తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
జనంసాక్షి
www.janamsakshi.org
మెదక్ - మహబూబ్‌నగర్
సంగారెడ్డి | సిద్దిపేట
జోగులాంబ గద్వాల
వనపర్తి | నారాయణపేట
నాగర్ కర్నూల్
ఆదివారం
06 సెప్టెంబర్ 2026




# బెల్ట్ షాపుల జోరు...
# జనం బేజారు!

- **కోహిర్ మండలంలో యథేచ్ఛగా మద్యం విక్రయాలపై మహిళా సంఘాల ఆగ్రహం**
- **రోడ్లపై మందుబాబుల వీరంగం.. ఇబ్బందులు పడుతున్న ప్రజలు**
- **ఎక్సైజ్, టాస్క్‌ఫోర్స్ అధికారులు స్పందించాలి.. జిల్లా కలెక్టర్ జోక్యం చేసుకోవాలి**





**కోహిర్, సెప్టెంబర్ 5 (జనంసాక్షి):** కోహిర్ మండలం లోని పలు గ్రామాలు, పట్టణ కాలనీల్లో బెల్ట్ షాపుల నిర్వహణపై మహిళా గ్రామస్తులు, స్థానికులు ఆందో ళన వ్యక్తం చేస్తున్నారు. నిబంధనలకు విరుద్ధంగా మద్యం విక్రయాలు జరుగుతున్నాయని, దీంతో ప్రజలకు, ముఖ్యంగా మహిళలు, విద్యా ర్థులు, యువతకు ఇబ్బందులు ఎదురవుతున్నాయని వారు ఆరోపిస్తు న్నారు. బెల్ట్ షాపులపై సంబంధిత అధికారులు కఠిన చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేస్తున్నారు.

రాష్ట్రంలో బెల్ట్ షాపులను నియంత్రిస్తామని ప్రభుత్వం గతంలో ఇచ్చిన హామీలను అమలు చేయాలని మహిళా కోరుతున్నాయి. ప్రభుత్వం ఏర్పడి రెండేళ్లు పూర్తవుతున్నా మద్యం విక్రయాల నియంత్రణలో ఆశించిన స్థాయిలో చర్యలు కనిపించడం లేదని వారు విమర్శిస్తు న్నారు.

**కిరాణా దుకాణాల్లోనూ మద్యం విక్రయాలా?**

గ్రామాల్లో కొన్ని కిరాణా దుకాణాలు, ఇతర వ్యాపార కేంద్రాల్లో సైతం మద్యం విక్రయాలు జరుగుతున్నాయని స్థానికులు ఆరోపిస్తున్నారు. మద్యం దుకాణాల నుంచి బెల్ట్ షాపులకు మద్యం సరఫరా అవు తోంది. కొన్ని ప్రాంతాల్లో మద్యం అందుబాటులో ఉండడం తో మద్యం ప్రియులు ఉదయం నుంచే సేవిస్తున్నారు అని, బాధితులు పేర్కొంటున్నారు. ఈ ఆరోపణలపై అధికారులు తనిఖీలు నిర్వహించి అక్రమ విక్రయాలను అరికట్టాలని కోరుతున్నారు.

**రోడ్లపై మందుబాబుల హల్‌చల్...**

బెల్ట్ షాపుల కారణంగా మద్యం అందుబాటు పెరగడంతో కొందరు మద్యం సేవించి రోడ్లపై హల్‌చల్ చేస్తున్నారని స్థానికులు చెబుతున్నారు. మద్యం మత్తులో రోడ్లపై పడిపోవడం, గొడవలకు దిగడం వంటి ఘటనలతో స్థానిక ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నాశీ అని మహిళలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సాయంత్రం వేళల్లో మహిళలు, వృద్ధులు బయటకు రావడానికి భయపడాల్సిన పరిస్థితి ఏర్పడుతోందని వారు వాపోయారు

**అప్పుగా మద్యం.. పెరుగుతున్న తాగుబోతుల సంఖ్య**

తెలిసిన వారికి అప్పుగా మద్యం ఇస్తుండటంతో మద్యం సేవించే వారి సంఖ్య పెరుగుతోందని మహిళలు ఆరోపిస్తున్నారు. యువత మద్యా నికి బానిసవుతుండటంతో కుటుంబాలపై ఆర్థిక భారం పెరుగుతోం దని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో బెల్ట్ షాపులపై కఠిన నిఘా అవసరమని కోరుతున్నారు.

**అధికారుల మౌనంపై అనుమానాలు...**

బెల్ట్ షాపులపై ఫిర్యాదులు, ఆరోపణలు వస్తున్నప్పటికీ ఎక్సైజ్, టాస్క్‌ఫోర్స్, సివిల్ పోలీస్ అధికారులు తగిన స్థాయిలో స్పందించడం లేదని స్థానికులు విమర్శిస్తున్నారు. లైసెన్సు పొందిన మద్యం దుకాణాల నుంచి అక్రమంగా మద్యం తరలిస్తున్నారనే ఆరోపణలపై తనిఖీలు నిర్వహించాలని డిమాండ్ చేస్తున్నారు. అధిక ధరలకు మద్యం విక్రయాలు జరుగుతున్నాయనే ఆరోపణలపైనా అధికారులు దృష్టి సారించాలని కోరుతున్నారు.

**జిల్లా కలెక్టర్ స్పందించాలి...**

కోహిర్ మండలంలోని గ్రామాలు, పట్టణ కాలనీల్లో బెల్ట్ షాపులపై ప్రత్యేక తనిఖీలు నిర్వహించి, నిబంధనలు ఉల్లంఘిస్తున్న వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోహిర్ మండల.ప్రజలు కోరుతున్నారు.

# పెబ్బేరు పిహెచ్‌సిలో డాక్టర్‌ను నియమిస్తాం

- **జిల్లా వైద్యాధికారి భాస్కర్ నాయక్**



**పెబ్బేరు సెప్టెంబర్ 5 (జనంసాక్షి):** పెబ్బేరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా వైద్యాధికారి భాస్కర్ నాయక్ శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఉన్న జనరల్ ఓపి రిజిస్టర్, డెలివరీ రిజిస్టర్, ఇన్ పేషెంట్ రిజిస్టర్, హాజరు రిజిస్టర్ తనిఖీ చేశారు. ఆస్పత్రిలో ప్రసవాల సంఖ్య పెంచాలని సూచించారు, అలాగే సీజనల్ వ్యాధుల మలేరియా, డెంగ్యూ, చికున్ గున్యా, రాకుండా ప్రతి మంగళవారం, శుక్రవారం రోజు అందరూ డ్రై డే కార్యక్రమం నిర్వహించాలనీ వైద్య సిబ్బందికి చెప్పినారు. అలాగే ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో నర్సింగ్ ఆఫీసర్ కొరత ఉన్నందున ఇద్దరిని నియమించారు, తొందరలో కొత్త డాక్టర్‌ను నియమిస్తానని చెప్పారు. ఇట్టి కార్యక్రమంలో పల్లె దవాఖాన డాక్టర్ సుధారాణి, ఆరోగ్య విస్తరణ అధికారి దామోదర్, నర్సింగ్ రావు , హెల్త్ సూపర్వైజర్ పార్వతి హెల్త్ అసిస్టెంట్ రాజశేఖర్ ఫార్మసిస్ట్ కుమారి, స్టాఫ్ నర్సింగ్ ఆఫీసర్ లక్ష్మీ, ల్యాబ్ టెక్నీషియన్ విక్టర్ రాజు, ఆస్పత్రి వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## జ్యోతిబా పూలే బి.సి. ఓవర్సీస్
# విద్యానిధి పథకానికి దరఖాస్తు చేసుకోండి

**నారాయణపేట,సెప్టెంబర్ 5(జనంసాక్షి):**నారాయణపేట జిల్లాలోని బి.సి, ఈ.బి.సి. విద్యార్థు లు విదేశాలలో ఉన్నత విద్యను అభ్యసించేందుకు తెలంగాణ ప్రభుత్వం అమ లు చేస్తున్న "మహాత్మా జ్యోతిబా పూలే బి.సి. ఓవ ర్సీస్ విద్యానిధి" పథకం ద్వారా ఆర్థిక సహాయం పొందేందుకు దరఖాస్తు చేసుకోవచ్చని బీసీ సంక్షేమ శాఖ అధికారి అబ్దుల్ ఖలీల్ ఒక ప్రకటనలో తెలిపారు. 2026 ఆగస్టు/సెప్టెంబర్ కొరకు దరఖాస్తు ల నమోదు ప్రక్రియ ఈ నెల 1 నుండి ప్రారంభమై, 30 వ తేదీ వరకు కొనసాగు తుందని తెలిపారు. విదేశా లలో పోస్ట్ గ్రాడ్యుయేషన్, పీహెచ్.డి. కోర్సులు అభ్యసిస్తున్న లేదా అభ్య సించేందుకు ఉద్దేశిస్తున్న అర్హత కలిగిన విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. వార్షిక ఆదాయం రూ. 5లక్షల లోపు ఉండాలనీ దరఖాస్తు చేసుకునే తేదీ నాటికి విద్యార్థి వయస్సు 35 సంవత్సరాలకు మించ కూడదనీ తెలిపారు. గ్రాడ్యుయేషన్‌లో కనీసం 60 శాతం మార్కులు లేదా అంతకంటే ఎక్కువ ఉండాలనీ అన్నారు.

అర్హత కలిగిన నారాయణపేట జిల్లా విద్యార్థులు నిర్ణీత గడువులోగా ఆన్‌లైన్ Telangana ePASS Portal:http://www.telanganaepass.cgg.gov.in ద్వారా దరఖాస్తు కోవాలని సూచించారు.

# లోక్ అదాలత్ ద్వారా బాధితులకు సత్వర న్యాయం

- **జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్**



**నారాయణపేట జిల్లా బ్యూరో, సెప్టెంబర్ 5(జనంసాక్షి):** నారాయణపేట జిల్లాలోని నారాయణపేట, కోస్గి, మక్తల్ కోర్టులలో ఈ నెల 12వ తేదీ శనివారం నిర్వహించ నున్న జాతీయ లోక్ అదాలత్‌ను ప్రజలు సద్విని యోగం చేసుకోవాలనిజిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ కోరారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ లోక్ అదాలత్ ద్వారా రాజీపడ దగిన కేసులను ఇరుపక్షాల పరస్పర అంగీ కారంతో త్వరితగతిన పరిష్కరించుకునే అవకాశం ఉంటుందని తెలిపారు. కోర్టులలో సుదీర్ఘకాలంగా కొన సాగుతున్న వివాదాలను ఇరువర్గాలు పరస్పర అవగాహనతో రాజీ చేసుకుని సత్వర పరిష్కారం పొందవ చ్చునారు.లోక్ అదాలత్‌లో క్రిమినల్ కంపౌండబుల్ కేసులు, సివిల్ తగాదాలు, ఆస్తి విభజన వివాదాలు, కుటుంబ, వైవాహిక వివాదాలు, బ్యాంకు రికవరీ కేసులు, సైబర్ కేసులు, విద్యుత్ చౌర్యానికి సంబం ధించిన కేసులు, చెక్ బౌన్స్ కేసులు తదితర రాజీ పడ దగిన కేసులను పరిష్కరిం చుకోవచ్చని తెలిపారు.

చిన్నచిన్న వివాదాలను పెద్దవిగా మార్చుకుని కక్షలు పెంచుకోవడం వల్ల ఇరు వర్గాల వారికి సమయం, ధనం వృథా కావడంతో పాటు మానసిక ఒత్తిడి కూడా ఏర్పడుతుందని ఎస్పీ పేర్కొన్నారు. అందు వల్ల పరస్పర చర్చలు, రాజీ ద్వారా సమస్యలను పరి ష్కరించుకోవడం ద్వారా స్నేహపూర్వక వాతావర ణాన్ని కొనసాగించవ చ్చునారు."రాజీ మార్గమే రాజమార్గం" అనే విషయా న్ని ప్రజలు గుర్తించి, న్యాయశాఖ కల్పించిన జాతీయ లోక్ అదాలత్ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని తమ వివాదాల కు త్వరితగతిన పరిష్కారం పొందాలని ఎస్పీ సూచించా రు.జిల్లాలోని పోలీస్ అధి కారులు, కోర్టు విధులు నిర్వహించే పోలీస్ సిబ్బం ది రాజీ పడదగిన కేసులను గుర్తించి, సంబంధిత ఇరువ ర్గాల వారిని సంప్రదించి కౌన్సిలింగ్ నిర్వహిస్తూ లోక్ అదాలత్ ద్వారా కేసుల పరిష్కారానికి అవగాహన కల్పిస్తారని తెలిపారు. తమ కేసులను రాజీ ద్వారా పరిష్కరించుకోవాలనుకునే వారు సంబంధిత పోలీస్ అధికారులు లేదా కోర్టు విధులు నిర్వహించే పోలీస్ సిబ్బందిని సంప్రదించాలని సూచించారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని తమ కేసులను రాజీ మార్గంలో పరిష్కరించుకుని ప్రశాంతమైన జీవితాన్ని కొనసాగించాలని ఎస్పీ విజ్ఞప్తి చేశారు.

# బీఆర్ఎస్ అంటేనే తప్పుడు ప్రచారం

- **వెయ్యి రోజుల కాంగ్రెస్ పాలన విజయోత్సవంలో మంత్రి సీతక్క**
- **వనపర్తిలో భారీ బైక్ ర్యాలీ.. రాజీవ్ చౌరస్తాలో కార్నర్ మీటింగ్**

మిగతా 11లో..







**వనపర్తి బ్యూరో, సెప్టెంబర్ 5 (జనంసాక్షి):** కాంగ్రెస్ ప్రజాపాలన ప్రభుత్వం వెయ్యి రోజులు పూర్తి చేసుకున్న సందర్భంగా వనపర్తి జిల్లా కేంద్రంలో శనివారం విజయోత్సవ కార్యక్రమాలు నిర్వహించారు. ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నుంచి చిట్యాల రోడ్డు వరకు కాంగ్రెస్ శ్రేణులు భారీ బైక్ ర్యాలీ చేపట్టారు. అనంతరం రాజీవ్‌గాంధీ చౌరస్తా లో నిర్వహించిన కార్నర్ మీటింగ్‌లో మంత్రి ధనసరి అనసూయ సీతక్క, పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, ఎమ్మెల్యే మేఘా రెడ్డి, ఎంపీ మల్లు రవి, డీసీసీ అధ్యక్షుడు శివసేనారెడ్డి పాల్గొన్నారు.

**ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ...** బీఆర్ఎస్ అంటేనే తప్పుడు ప్రచారానికి మారుపేరని విమర్శించారు. పదేళ్ళ అధికారంలో ఉన్న బీఆర్ఎస్ ప్రజలకు చేసిన పనులను వివరించకుండా కాంగ్రెస్ ప్రభుత్వంపై విమర్శలు చేయడం సరికాదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతి నియోజకవర్గంలో సుమారు రూ.2 వేల కోట్ల అభివృద్ధి పనులు చేపడుతోందని తెలిపారు. కళ్యాణలక్ష్మి పథకంపై ఎవరో కేసు వేస్తే దానికి కాంగ్రెస్ ప్రభుత్వమే కారణమంటూ బీఆర్ఎస్ తప్పుడు ప్రచారం చేస్తోందని ఆరోపించారు. పార్టీలకు అతీతంగా అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందిస్తున్నామని చెప్పారు.

కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత 72 వేల ఉద్యోగాలు కల్పించామని, ప్రతి ఏడాది జాబ్ క్యాలెండర్ విడుదల చేసి నియామకాలు చేపడుతున్నామని సీతక్క తెలిపారు. అంగన్‌వాడీ, పోలీసు శాఖలోనూ నియామకాలకు చర్యలు తీసుకున్నామని పేర్కొన్నారు. పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో లక్ష ఉద్యోగాలు కూడా ఇవ్వలేదని విమర్శించారు.

# 30 ఏళ్ల క్రితమే బైపాస్ రోడ్డు వేశా.. ఇప్పుడు రూ.18 కోట్లతో అభివృద్ధి చేస్తున్నా

- టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి

**సంగారెడ్డి, సెప్టెంబర్ 5 (జనంసాక్షి):** సంగారెడ్డి పట్టణ అభివృద్ధికి తాను ఎప్పటి నుంచో కృషి చేస్తున్నానని టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ ఎమ్మెల్యే జగ్గారెడ్డి అన్నారు. 1995లో మున్సిపల్ చైర్మన్‌గా ఉన్న సమయంలో రూ.80 లక్షలతో బైపాస్ రోడ్డును బీటీ రోడ్డుగా నిర్మించానని, ప్రస్తుతం సీఎం రేవంత్‌రెడ్డితో మాట్లాడి అదే రోడ్డును విస్తరించేందుకు రూ.18 కోట్ల నిధులు తీసుకొచ్చానని తెలిపారు.

శనివారం సంగారెడ్డి ఐబీ గెస్ట్‌హౌస్‌లో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. సంగారెడ్డి అభివృద్ధి ఎలా చేయాలో తనకు తెలుసన్నారు. అప్పట్లో మున్సిపాలిటీకి వచ్చిన రూ.కోటి గ్రాంటులో రూ.20 లక్షలు కౌన్సిలర్ల పనులకు కేటాయించి, రూ.80 లక్షలతో బైపాస్ రోడ్డు నిర్మించామని గుర్తుచేశారు. ఆ రోడ్డు కారణంగానే చుట్టుపక్కల కాలనీలు అభివృద్ధి చెందాయని పేర్కొన్నారు.

ప్రస్తుతం బైపాస్ రోడ్డు విస్తరణ పనుల్లో చెట్లు, విద్యుత్ సరఫరా, వ్యాపారులకు ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. కొన్ని సమస్యల కారణంగా పనుల్లో జాప్యం జరుగుతోందని, దీనిని కొందరు రాజకీయంగా వాడుకుంటూ నెగెటివ్ ప్రచారం చేస్తున్నారని విమర్శించారు. రోడ్డు నిర్మాణం ఎంత కష్టమో ప్రజలు అర్థం చేసుకోవాలని కోరారు.

సదాశివపేట కందకం రోడ్డును కూడా తానే నిర్మించానని, సిద్ధాపూర్‌లో సుమారు 5 వేల మంది పేదలకు ఇళ్ల స్థలాలు ఇప్పించానని తెలిపారు. అభివృద్ధి పనులను రాజకీయ కోణంలో చూడకుండా



సహకరించాలని కోరారు. బీఆర్ఎస్ హయాంలో బైపాస్ అభివృద్ధి జరగలేదని విమర్శిస్తూ, ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ రూ.18 కోట్లు తీసుకొచ్చి పనులు చేపడుతున్నామని అన్నారు. సమావేశంలో టీపీసీసీ నాయకులు తోపాజీ అనంత కిషన్, జార్జ్, కూన సంతోష్‌కుమార్, షఫీ, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# ఎస్ఐఆర్‌పై చిన్నగనాపూర్ గ్రామంలో సమీక్ష సమావేశం

- తిరస్కరణకు గురైన ఓటర్లు పత్రాలు అందజేయాలి
- గ్రామ సర్పంచ్ చందాపురం మధుసూదన్ రెడ్డి ఆధ్వర్యంలో



**కొల్చారం, సెప్టెంబర్ 05 (జనంసాక్షి):** కొల్చారం మండలంలోని చిన్నగనాపూర్ గ్రామంలో సర్పంచ్ మధుసూదన్ రెడ్డి ఆధ్వర్యంలో ఎస్ఐఆర్‌పై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా తహసీల్దార్ శ్రీనివాస చారి, డిప్యూటీ తహసీల్దార్ నాగవర్ధన్ హాజరయ్యారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ ఎస్ఐఆర్ ప్రక్రియలో తిరస్కరణకు గురైన ఓటర్లు సంబంధిత ధ్రువపత్రాలను బీఎల్ఓలకు అందజేయాలని సూచించారు. ఓటర్లకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అవసరమైన పత్రాలను సమర్పించి ప్రక్రియను పూర్తి చేసుకోవాలని తెలిపారు. కార్యక్రమంలో ఆర్ఐ శ్రీవిద్య, గ్రామ కార్యదర్శి శ్రీనివాసులు, వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ వెయ్యి రోజుల పరిపాలనలో పదేళ్లు వెనుకకు

- వెయ్యి రోజుల విధ్వాంస పాలనపై ఇంటింటికి బాకీ కార్డు - కౌన్సిలర్ జైపాల్ నాయక్



**తూప్రాన్, సెప్టెంబర్ 5 (జనంసాక్షి):** మెదక్ జిల్లా తూప్రాన్ మున్సిపల్‌లోని నాలుగో వార్డ్‌లో మున్సిపల్ కౌన్సిలర్ రాథోడ్ జైపాల్ నాయక్ కాంగ్రెస్ వెయ్యి రోజుల విధ్వంసం పరిపాలనపై ఇంటింటికి బాకీ కార్డుల పంచుతూ మీడియాతో మాట్లాడారు. బిఆర్ఎస్ పార్టీ ఆదేశాలు సారాంశం భాగంగా వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ హరీష్ రావు గజ్వేల్ నియోజకవర్గం ఇన్చార్జ్ ఒంటేరు ప్రతాపరెడ్డి ఆదేశాల మేరకు ఈరోజు ఇంటింటికి బాకీ కార్డులు పంచుతున్నామని తెలంగాణ రాష్ట్రం కాంగ్రెస్ 1000 రోజుల పరిపాలనలో పదేళ్లు వెనుకక వెళ్లిందని ప్రజలకు పనులు వదిలేసి దోచుకునే పరిపాలన విధంగా కాంగ్రెస్ పార్టీ పరిపాలన ఉందని ఇంటింటికి ఏదైతే కాంగ్రెస్ పార్టీ హామీలు ఇచ్చి ఇవ్వకుంట కాలం గడుపుతుందో దానికి గాను అన్ని రంగాలలో మోసపూరిత హామీలు ఇచ్చి రైతులకు మహిళలకు ప్రభుత్వ ఉద్యోగాలకు ఆటో డ్రైవర్లకు ఏ వర్గానికి ఏ హామీలు నెరవేరుచుకుంటా మూడేళ్లు కాలం గడుపుకొని సాగుతున్న విధ్వంస పరిపాలనపై ప్రజలకు వివరణ ఇస్తున్నామని రానున్న రోజుల్లో బిఆర్ఎస్ పార్టీకి మంచి ఆదరణ ఉంటుందని ప్రజలు మంచి స్పందన ఉందని వచ్చే ఎన్నికల్లో కేసీఆర్ నే మళ్లీ సీఎం చేద్దాం అని ప్రజలలో ఉందని తెలిపారు .ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు అనిల్, కొత్త నర్సింలు ,శ్రీకాంత్, నరేష్, హైమద్, శ్రీను శేఖర్ లూకా తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా స్థాయికి ఎంపికైన సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్, కాలేజీ విద్యార్థులు




**చేర్యాల, సెప్టెంబర్ 05(జనంసాక్షి):** స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా మండల స్థాయి పోటీలలో పాల్గొని జిల్లా స్థాయికి ఎంపికయ్యారని తెలంగాణ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ కళాశాల ప్రిన్సిపాల్ పోలోజు నరసింహ చారి శనివారం తెలియజేశారు. 17 సంవత్సరాల విభాగంలో కోకో ఆట నుండి 9 మంది, కబడ్డీ విభాగంలో ఆరుగురు విద్యార్థులు, వాలీబాల్ విభాగంలో ఆరుగురు, 14 సంవత్సరాల విభాగంలో వాలీబాల్‌లో ఇద్దరు విద్యార్థులు, కబడ్డీలో ఇద్దరు విద్యార్థులు, ఎంపికైనట్లు వారు తెలిపారు. ఎంపికైన విద్యార్థులను ఈ సందర్భంగా ప్రిన్సిపల్ అధ్యాపకులు అభినందించారు.

# బహుముఖ ప్రజ్ఞాశాలి ప్రసాద్



**శివ్వంపేట, సెప్టెంబర్ 5 (జనంసాక్షి):** దివంగత నేత జిన్నారం పెద్దగౌని ప్రసాద్ బహుముఖ ప్రజ్ఞాశాలి అని బీఆర్ఎస్ మండల అధ్యక్షులు రమణ గౌడ్ అన్నారు. ప్రసాద్ 57వ జయంతి సందర్భంగా గూడూరు గ్రామంలో ఆయన విగ్రహానికి సర్పంచ్ భ్యాగరి నర్సయ్య, మాజీ సర్పంచ్ స్వరాజ్యలక్ష్మీ శ్రీనివాస్‌గౌడ్, నాయకులతో కలిసి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజాసేవే ధ్యేయంగా పనిచేసిన ప్రసాద్ సర్పంచ్, ఎంపీటీసీగా ప్రజల మన్ననలు పొందారన్నారు. ఆయన సోదరుడు, హైకోర్టు న్యాయవాది శివకుమార్ గౌడ్ ప్రసాద్ పేరిట ట్రస్ట్ ఏర్పాటు చేసి పలు సామాజిక సేవా కార్యక్రమాలు చేపడుతున్నారని తెలిపారు. ప్రసాద్ ఆశయాల సాధనకు కృషి చేస్తామన్నారు. అనంతరం గ్రామస్తులకు స్వీట్లు, అరటి పండ్లు పంపిణీ చేశారు.

# విద్యుత్ షాక్‌తో.. మేకమృతి..



**గండీడ్,సెప్టెంబర్ 05(జనంసాక్షి):** మేత కోసం వెళ్లిన మేక విద్యుత్ షాక్‌కు గురై మృతి చెందిన ఘటన గండీడ్ మండలంలో చోటుచేసుకుంది. వివరాలలోకి వెళితే.. గండీడ్ మండల పరిధిలోని మన్సూర్‌పల్లి గ్రామానికి చెందిన ఎదుల బుగ్గనకు చెందిన మేకలు మేతకు వెళ్లగా..అంతర్ గంగాగుట్ట సమీపంలోని సల్కర్‌పేట్ గ్రామానికి చెందిన,బొంబాయి బాబు పొలంలో ఉన్న విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ సమీపంలో ఓ మేక విద్యుత్ షాక్‌కు గురై అక్కడికక్కడే మృతి చెందింది.మృతిచెందిన మేక విలువ సుమారు రూ.20,వేల వరకు ఉంటుందని బాధితుడు తెలిపారు. విద్యుత్ శాఖ అధికారుల నిర్లక్ష్యంతోనే ప్రమాదం జరిగిందని ఆరోపించిన ఆయన..ఘటనపై అధికారులు స్పందించి బాధితుడికి తగిన పరిహారం అందించాలని కోరారు.

# భక్తిశ్రద్ధలతో తిరుమలనాథ స్వామి వృషభాల బండ్ల ఊరేగింపు



**మహమ్మదాబాద్, సెప్టెంబరు 5 (జనంసాక్షి):** మండలంలోని జూలపల్లి చింతగట్టుపై కొలువుదీరిన శ్రీ తిరుమలనాథ స్వామివారి వృషభాల బండ్ల ఊరేగింపును శనివారం భక్తిశ్రద్ధలతో వైభవంగా నిర్వహించారు. శ్రావణ మాసం చివరి శనివారం సందర్భంగా ఏటా నిర్వహించే ఈ ఉత్సవాన్ని గ్రామ సర్పంచ్ జి. పద్మ, గ్రామ పెద్దల ఆధ్వర్యంలో చేపట్టారు. స్వామివారి నామస్మరణలు, మంగళ వాయిద్యాలతో గ్రామంలో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది.

దాదాపు 500 ఏళ్ల చరిత్ర కలిగిన ఈ పుణ్యక్షేత్రంలో కొనసాగుతున్న ఆచార సంప్రదాయాలను భక్తులు భక్తిభావంతో పాటించారు. మండలంలోని వివిధ గ్రామాల నుంచి భక్తులు తరలివచ్చి స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

స్వామివారికి ప్రీతికరమైనదిగా భావించే 'హుండ్రాళ్ల పాయశం' ఉత్సవంలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. భక్తులు మొక్కులు చెల్లించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు. వృషభాల బండ్ల ఊరేగింపుతో జూలపల్లి భక్తిపారవశ్యంలో మునిగిపోయింది. గ్రామ పెద్దలు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# సద్దలోనిపల్లి శ్రీకృష్ణ స్వామి బ్రహ్మోత్సవాల్లోఎంపీ డీకే. అరుణ



**మల్దకల్, సెప్టెంబర్ 05(జనంసాక్షి):** మండలంలోని సద్దలోనిపల్లి గ్రామంలో శనివారం శ్రీకృష్ణ స్వామి బ్రహ్మోత్సవాల సందర్భంగా మహబూబ్‌నగర్ పార్లమెంట్ సభ్యురాలు డికె. అరుణమ్మ,జిల్లా యువ నాయకురాలు డీకే. స్నిగ్ధ రెడ్డి స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

**ఈ సందర్భంగా ఎంపీ డీకే. అరుణమ్మ మాట్లాడుతూ..,**

శ్రీకృష్ణ స్వామి ఆశీస్సులతో ఈ సంవత్సరం సమృద్ధిగా వర్షాలు కురిసి రైతాంగం ఆనందంగా ఉండాలని,పంటలు సమృద్ధిగా పండాలని కోరారు.గ్రామీణ ప్రాంతాలు సుభిక్షంగా ఉండి, ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో జీవించాలని స్వామి వారిని ప్రార్థించారు. రైతులు ఆర్థికంగా అభివృద్ధి చెందాలని, ప్రతి కుటుంబంలో ఆనందం, శాంతి నెలకొనాలని ఆకాంక్షించారు.

# 22-ఏ నిషేధిత జాబితాపై బీజేపీ మహాధర్నా

- ఇందిరాపార్క్ ధర్నాలో చేర్యాల నాయకులు



**చేర్యాల, సెప్టెంబర్ 05(జనంసాక్షి):** నిరుపేదలు, అమాయక రైతుల భూములను 22-ఏ నిషేధిత జాబితాలో చేర్చిన కాంగ్రెస్ ప్రభుత్వ వైఖరికి నిరసనగా బీజేపీ పార్టీ ఆధ్వర్యంలో శనివారం హైదరాబాద్ ఇందిరాపార్క్ వద్ద నిర్వహించిన మహాధర్నాలో చేర్యాల మండల అధ్యక్షులు వడ్లకొండ సంజీవులు గౌడ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎన్నో ఏళ్లుగా సాగు చేసుకుంటున్న పేద రైతుల భూములను కాంగ్రెస్ ప్రభుత్వం కక్షపూరితంగా 22-ఏ జాబితాలో చేర్చి రైతులను ఇబ్బందులకు గురిచేస్తోందని మండిపడ్డారు. వెంటనే నిషేధిత జాబితా నుంచి రైతుల భూములను తొలగించి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో రైతుల పక్షాన బీజేపీ పెద్ద ఎత్తున ఉద్యమిస్తుందని హెచ్చరించారు.

# వెయ్యి రోజుల పాలన.. హామీలు ఎక్కడ?

- మెదక్ మాజీ డిప్యూటీ స్పీకర్ పద్మా దేవేందర్‌రెడ్డి
- మహిళలకు రూ.2,500 భృతి.. తులం బంగారం.. ఉచిత స్కూటీలు ఏమయ్యాయి?
- కాంగ్రెస్‌ది ప్రజా పాలన కాదు.. మోసపూరిత పాలన...
- మహిళలకు ఇచ్చిన హామీలు గాలికి..
- పింఛన్ల పెంపు ఏమైంది?
- అభివృద్ధి శూన్యం.. ప్రకటనలే ఎక్కువ..
- మహిళా సదస్సులో మాజీ డిప్యూటీ స్పీకర్ పద్మా దేవేందర్‌రెడ్డి ధ్వజం..

మెదక్, సెప్టెంబర్ 5 (జనంసాక్షి): రాష్ట్రంలో సీఎం రేవంత్‌రెడ్డి వెయ్యి రోజుల పాలన మోసపూరితంగా సాగుతోందని మాజీ డిప్యూటీ స్పీకర్ ఎం. పద్మా దేవేందర్‌రెడ్డి విమర్శించారు. ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా ప్రజా పాలన పేరుతో మోసం చేస్తున్నారని ఆరోపించారు. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు శనివారం పట్టణంలోని పోస్ట్ ఆఫీస్ వద్ద బీఆర్ఎస్ ఆధ్వర్యంలో మహిళా సదస్సు నిర్వహించారు.

ఈ సందర్భంగా మహిళలతో కలిసి బతుకమ్మ ఆడుతూ, బంజారా మహిళలతో సంప్రదాయ నృత్యాలు, కోలాటం నిర్వహిస్తూ వినూత్నంగా నిరసన తెలిపారు. మహిళలకు నెలకు రూ.2,500 ఆర్థిక సాయం, కల్యాణలక్ష్మితో తులం బంగారం, విద్యార్థినులకు ఉచిత స్కూటీలు వంటి హామీలను ప్రభుత్వం విస్మరించిందని పద్మా దేవేందర్‌రెడ్డి అన్నారు. 33 నెలల కాలానికి ఒక్కో మహిళకు సుమారు రూ.82,500 బకాయి పడినట్లేనని పేర్కొన్నారు. వృద్ధులు, బీడీ కార్మికులకు రూ.4 వేలు, దివ్యాంగులకు రూ.6 వేలు పింఛన్ ఇస్తామని చెప్పి అమలు చేయలేదని విమర్శించారు.

మాజీ ఎమ్మెల్సీ శేరి సుభాష్‌రెడ్డి, బీఆర్ఎస్ నాయకుడు కంఠారెడ్డి తిరుపతిరెడ్డి మాట్లాడుతూ ఆరు గ్యారెంటీలు, 420 హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం వాటి అమలును విస్మరించిందన్నారు. రూ.500కే గ్యాస్ సిలిండర్, రైతులకు అధిక ఆర్థిక సాయం, మహిళా డిక్లరేషన్ హామీలను మరిచిపోయిందని ఆరోపించారు.





ప్రభుత్వ వైఫల్యాలతో మహిళలు, రైతులు, వృద్ధులు, దివ్యాంగులు, నిరుద్యోగులు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు.

ప్రజా సమస్యలపై బీఆర్ఎస్ నిరంతరం పోరాడుతూ హామీల అమలుకు ప్రభుత్వంపై ఒత్తిడి తెస్తుందని నాయకులు స్పష్టం చేశారు. కార్యక్రమంలో పలువురు మాజీ ప్రజాప్రతినిధులు, కౌన్సిలర్లు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళలు పాల్గొన్నారు.



## ఇందిరా పార్క్ వద్ద బిజెపి దీక్షలో పాల్గొన్న బిజెపి నాయకులు

పెద్ద శంకరంపేట్, సెప్టెంబర్ 5 (జనంసాక్షి): హైదరాబాదులోని ఇందిరాపార్క్ వద్ద భూభారతిపై బిజెపి చేపట్టిన మహాదీక్ష లో తెలంగాణ రాష్ట్ర బిజెపి అధ్యక్షులు రామచంద్రరావు. బిజెపి శాసనసభ పక్ష నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డిలకు మద్దతుగా శనివారం సంగారెడ్డి జిల్లా బిజెపి అధ్యక్షురాలు గోదావరి అంజిరెడ్డి. సంగారెడ్డి జిల్లా బిజెపి ఓబీసీ అధ్యక్షుడు కోణం విఠల్ మహా దీక్షలో పాల్గొన్నారు.. ప్రభుత్వం వెంటనే 22ఏ భూములపై విచారణ చేపట్టాలని వారు డిమాండ్ చేశారు.. 22 ఏ కు సంబంధించి పేద ప్రజల భూములకు ప్రభుత్వం న్యాయం చేయాలని వారు పేర్కొన్నారు.. ఈ కార్యక్రమంలో సంగారెడ్డి జిల్లా బిజెపి ప్రధాన కార్యదర్శి రాజశేఖర్ రెడ్డి.. బీజేవైఎం అధ్యక్షులు ప్రవీణ్ యాదవ్.. బిజెపి నాయకులు తదితరులు పాల్గొన్నారు..

## మునిపల్లిలో 9 నుంచి మండల స్థాయి క్రీడా పోటీలు



మునిపల్లి, సెప్టెంబర్ 5 (జనంసాక్షి): మునిపల్లి మండలంలో 70వ పాఠశాల క్రీడా సమాఖ్య ఆధ్వర్యంలో మండల స్థాయి క్రీడా పోటీలు ఈ నెల 9 నుంచి 11వ తేదీ వరకు నిర్వహించనున్నట్లు మండల విద్యాధికారి తెలిపారు. ఈ మేరకు మండల వనరుల కేంద్రంలో వ్యాయామ ఉపాధ్యాయులతో సన్నాహక సమావేశం నిర్వహించారు. పోటీల నిర్వహణ, విద్యార్థుల పాల్గొనడం, జట్ల ఎంపిక, క్రీడా ప్రాంగణాల ఏర్పాట్లపై చర్చించారు. సెప్టెంబర్ 9న అండర్-14, అండర్-17 బాలురు, బాలికలకు వాలీబాల్, 10న ఖోఖో, 11న కబడ్డీ పోటీలు నిర్వహించనున్నారు. పోటీలు లింగంపల్లి బీజీఆర్ఎస్ ఉన్నత పాఠశాలలో జరుగుతాయని తెలిపారు. అర్హత కలిగిన విద్యార్థులను అన్ని పాఠశాలల నుంచి పెద్ద సంఖ్యలో పాల్గొనేలా ప్రధానోపాధ్యాయులు, వ్యాయామ ఉపాధ్యాయులు చర్యలు తీసుకోవాలని సూచించారు.

## మైసంపల్లిలో మృతుని కుటుంబానికి ఎమ్మెల్యే హరీష్ రావు ఆర్థిక సహాయం



నంగునూర్, సెప్టెంబర్ 5 (జనంసాక్షి): నంగునూరు మండలం మైసంపల్లి గ్రామానికి చెందిన తోర్ల రాజవ్వ వయస్సు 80 సంవత్సరాలు శనివారం ఉదయం అనారోగ్యంతో మృతి చెందడం జరిగింది. ఈ విషయాన్ని గ్రామ సర్పంచ్ సోమిరెడ్డి నరేష్ రెడ్డి మాజీమంత్రి సిద్దిపేట శాసనసభ్యులు హరీష్ రావు దృష్టికి తీసుకెళ్లారు. సమాచారం అందుకున్న ఎమ్మెల్యే హరీష్ రావు వెంటనే స్పందించి, మృతురాలి దహన సంస్కారాల నిమిత్తం రూ. 5,000/- (ఐదు వేల రూపాయల) ఆర్థిక సహాయాన్ని అందించారు.? ఈ ఆర్థిక సహాయాన్ని గ్రామ సర్పంచ్ సోమిరెడ్డి నరేష్ రెడ్డి , గ్రామంలోని గ్రామ పెద్దల సమక్షంలో మృతురాలి కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా హరీష్ రావు ఉదారతకు మరియు సర్పంచ్ నరేష్ రెడ్డి చొరవకు బాధిత కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

## కేసీఆర్ రాజీనామా చేయాలని కాంగ్రెస్ డిమాండ్

కొండపాక, సెప్టెంబర్ 5 (జనంసాక్షి): మాజీ ముఖ్యమంత్రి, గజ్వేల్ ఎమ్మెల్యే కేసీఆర్ తన ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేయాలని కొండపాక కాంగ్రెస్ ప్రజాప్రతినిధులు డిమాండ్ చేశారు. దుద్దెడ గ్రామంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి బైక్ ర్యాలీ ప్రారంభించారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షులు మంచాల కనకరాములు, సర్నా రెడ్డి మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి వెయ్యి రోజులు పూర్తవుతున్నా కేసీఆర్ ఫామ్‌హౌస్‌కే పరిమితమై ప్రజా సమస్యలు, నియోజకవర్గ అభివృద్ధిపై దృష్టి సారించడం లేదని విమర్శించారు. గజ్వేల్ నియోజకవర్గ సమస్యలను అసెంబ్లీలో ప్రస్తావించి పెండింగ్ పనుల పరిష్కారానికి కృషిచేయాలని సూచించారు. ప్రజలకు, నియోజకవర్గానికి దూరంగా ఉండే పరిస్థితిలో ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో రేవంత్‌రెడ్డి ప్రభుత్వం అభివృద్ధి, సంక్షేమ పథకాలను అమలుచేస్తూ ముందుకు సాగుతోందన్నారు. దుద్దెడ నుంచి గజ్వేల్ పట్టణం లోని ప్రధాన వీధుల మీదుగా బైక్ ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ విరూపాక్ష శ్రీనివాస్‌రెడ్డి, వైస్ చైర్మన్ బట్ట పరశురాములు, జిల్లా నాయకులు, సర్పంచులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పిఆర్టీయూ చిలప్‌చేడ్ మండల నూతన కమిటీ ఏకగ్రీవ ఎన్నిక...

- ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తాం...
- నూతన అధ్యక్షుడు నాగేందర్ రెడ్డి...





చిలప్‌చేడ్, సెప్టెంబర్ 4 (జనంసాక్షి): పిఆర్టీయూ చిలప్‌చేడ్ మండల శాఖ సర్వసభ్య సమావేశం గురువారం సాయంత్రం మండల అధ్యక్షులు సునీల్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశంలో మండల నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల నూతన అధ్యక్షుడిగా డి.నాగేందర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శిగా బుచ్చి రాములు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు నాగేందర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి బుచ్చి రాములు మాట్లాడుతూ ఉపాధ్యాయులకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటామని, వారి సమస్యలను తెలుసుకుని పరిష్కారం కోసం కృషి చేస్తామని తెలిపారు. ఉపాధ్యాయుల హక్కులు, సంక్షేమం కోసం సంఘం తరఫున నిరంతరం పోరాడుతామని పేర్కొన్నారు. పిఆర్టీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి సామ్య నాయక్ మాట్లాడుతూ ఉద్యోగులకు భారంగా మారిన సీపీఎస్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని, అలాగే ప్రభుత్వం వెంటనే పిఆర్టీయూ ప్రకటించాలని డిమాండ్ చేశారు. ఉపాధ్యాయు ల న్యాయమైన సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పిఆర్టీయూ గౌరవ అధ్యక్షులు సబ్బని శ్రీనివాస్, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు మోతే శ్రీనివాస్, సీనియర్ నాయకులు రామచంద్ర రెడ్డి, సామ్యూల్, జిల్లా బాధ్యులు ధన్‌సింగ్, సర్వన్, మండల బాధ్యులు మురళి, విజయ్, శోభ, నర్సింలు, నవనీత, సంతోష్, మౌనిక, గణేష్, పాండరి, నర్సయ్యతో పాటు ప్రాథమిక సభ్యులు పాల్గొన్నారు.

## పదేళ్లలో జరగని పాలన వెయ్యి రోజులలో జరుగుతుందా...!

- అవును ముమ్మాటికి మేము చేసి చూపించాం
- కౌడిపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పట్లూరి శ్రీనివాసరావు
- తెలంగాణను అప్పులపాలు చేసింది బీఆర్ఎస్
- పదేళ్లలో ఆస్తులు కూడబెట్టుకుంది బిఆర్ఎస్

కౌడిపల్లి, సెప్టెంబర్ 5 (జనంసాక్షి): పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో జరగని అభివృద్ధిని కాంగ్రెస్ ప్రభుత్వం వెయ్యి రోజుల్లో చేసి చూపించిందని కౌడిపల్లి మండల కాంగ్రెస్ అధ్యక్షుడు పట్లూరి శ్రీనివాసరావు అన్నారు. శనివారం కౌడిపల్లిలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణను బీఆర్ఎస్ ప్రభుత్వం అప్పుల కుప్పగా మార్చిందని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వాన్ని విమర్శించే నైతిక హక్కు బీఆర్ఎస్‌కు లేదన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన వెంటనే మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, గృహజ్యోతి పథకం కింద 200 యూనిట్ల ఉచిత విద్యుత్, కొత్త రేషన్ కార్డుల పంపిణీ, రేషన్ కార్డుదారులకు సన్నబియ్యం పంపిణీ వంటి సంక్షేమ కార్యక్రమాలను అమలు చేసిందన్నారు. రైతులకు తొలి విడతలో సాధ్యమైనంత మేరకు రుణమాఫీ చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదేనని పేర్కొన్నారు. ప్రజా సంక్షేమం, అభివృద్ధికి ప్రభుత్వం ప్రాధాన్యమిస్తూ ముందుకు సాగుతోందన్నారు.

గత బీఆర్ఎస్ ప్రభుత్వం మిగిల్చిన అప్పులు, బకాయిల భారాన్ని అధిగమిస్తూ అభివృద్ధి కార్యక్రమాలు కొనసాగించడం ప్రస్తుత ప్రభుత్వానికి సవాలుగా మారిందన్నారు. అయినప్పటికీ ఇచ్చిన హామీల అమలుతో పాటు సంక్షేమ పథకాలను కొనసాగిస్తున్నామని తెలిపారు.

బీఆర్ఎస్ పాలనలో రాష్ట్రస్థాయి నుంచి మండలస్థాయి నాయకులు, కార్యకర్తల వరకు కొందరి ఆస్తులు భారీగా పెరిగాయని శ్రీనివాసరావు ఆరోపించారు. కేసీఆర్ పదేళ్ల ముందు, పదేళ్ల తర్వాత ఆస్తుల విలువ ఎంత పెరిగిందో బీఆర్ఎస్ నాయకులు ప్రజలకు వివరించాలని డిమాండ్ చేశారు. సెప్టెంబర్ 3న కౌడిపల్లిలో నిర్వహించిన బీఆర్ఎస్ సమావేశంలో భారీగా ఫ్లెక్సీలు ఏర్పాటు చేసి ఖర్చు చేసిన నిధులు ఎక్కడి నుంచి వచ్చాయో వెల్లడించాలని ప్రశ్నించారు.



బీఆర్ఎస్ నాయకులు విమర్శలు చేసే ముందు తమ పదేళ్ల పాలనపై ఆత్మపరిశీలన చేసుకోవాలని సూచించారు. సమావేశంలో గౌడచర్ల ప్రశాంత్, ప్రవీణ్‌రెడ్డి, రఘు, మొల్ల పాషా, ఫారుక్, కొర్ర శీను, అల్లిపేట నరహరి, జీవన్‌గౌడ్, కొట్టాల మాజీ సర్పంచ్ నరహరి తదితరులు పాల్గొన్నారు.

# మహిళా సంక్షేమం సాధికారతకు ప్రభుత్వం పెద్దపీట

## మహిళా సమైక్య భవనం ప్రారంభించిన ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి



**ఉర్కొండ, సెప్టెంబర్ 05 (జనంసాక్షి);** పేదల సంక్షేమానికి మహిళా సాధికారికకు ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుద్ రెడ్డి అన్నారు. మండలంలోని గుండ్ల గుంటపల్లి గ్రామంలో నూతనంగా నిర్మించిన మహిళా సమాఖ్య భవనాన్ని ముఖ్య అతిథిగా పాల్గొని జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుద్ రెడ్డి ప్రారంభించారు. అనంతరం గ్రామంలో నూతనంగా నిర్మించిన అండర్ డ్రైనేజీని కూడా ఎమ్మెల్యే ప్రారంభించారు.

ఈ సందర్భంగా మాట్లాడుతూ మహిళా సమాఖ్య భవనాలు మహిళా సంఘాల బలోపేతానికి ఉపయోగ పడతాయని, మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందాలని ఈ సందర్భంగా తెలియజేశారు. అనంతరం స్మార్ట్ రేషన్ కార్డులను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. గ్రామంలో నూతనంగా నిర్మించిన అండర్ డ్రైనేజీనీ ఈ సందర్భంగా ప్రారంభించారు.

ఈ కార్యక్రమంలో మండల తాహసిల్దార్ యూసుఫ్ అలీ, ఎంపీడీవో సత్యపాల్ రెడ్డి, మండల కాంగ్రెస్ అధ్యక్షులు అయూబ్ పాషా, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ద్యాప నిఖిల్ రెడ్డి, మండలంలోని అన్ని గ్రామాల సర్పంచులు, ఉపసర్పంచ్, మాజీ ప్రజాప్రతి నిధులు, అన్ని శాఖల అధికారులు లబ్ధిదారులు గ్రామ స్తులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యా హక్కు చట్టం అవగాహన సదస్సును జయప్రదం చేయండి

- **విద్యార్థులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో హాజరుకావాలి**
- **ఐఎన్‌హెచ్‌ఆర్‌పీసీ రాష్ట్ర నాయకులు డా. డి. ఓంప్రకాష్, జిల్లా ప్రధాన కార్యదర్శి యం.ఏ. ఖైసర్**



**నారాయణఖేడ్, సెప్టెంబర్ 5 (జనంసాక్షి):** విద్యాహక్కు చట్టంపై ప్రజల్లో అవగాహన పెంపొందించేందుకు ఈ నెల 6న సంగారెడ్డి జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ స్టడీ సర్కిల్ భవన్‌లో మధ్యాహ్నం 1 గంటకు ఐఎన్‌హెచ్‌ఆర్‌పీసీ ఆధ్వర్యంలో నిర్వహించే అవగాహన సదస్సును జయప్రదం చేయాలని రాష్ట్ర నాయకులు డా. డి. ఓంప్రకాష్, సంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి యం.ఏ. ఖైసర్ పిలుపునిచ్చారు. శనివారం విలేకరులతో మాట్లాడుతూ విద్య ప్రతి విద్యార్థి ప్రాథమిక హక్కు అని, దాని సమర్థవంతమైన అమలుకు ప్రజల్లో చైతన్యం అవసరమన్నారు. తెలంగాణ విద్యా వ్యవస్థలోని సమస్యలు, విద్యార్థులకు రాజ్యాంగం కల్పించిన హక్కులు, విద్యా హక్కు చట్టం అమలు తీరు, పాఠశాలల్లో విద్యార్థులు, ఉపాధ్యాయుల హక్కుల పరిరక్షణ, విద్యారంగంలో ప్రభుత్వ బాధ్యత తదితర అంశాలపై సదస్సులో చర్చించనున్నట్లు తెలిపారు. ఐఎన్‌హెచ్‌ఆర్‌పీసీ చైర్మన్, జేఎన్‌టీయూ ప్రొఫెసర్ నవోదయ సిద్ధార్థతో పాటు పలువురు ప్రొఫెసర్లు, విద్యావేత్తలు, మానవ హక్కుల ప్రతినిధులు పాల్గొని ప్రసంగించనున్నట్లు వెల్లడించారు. విద్యార్థులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, సంఘాల ప్రతినిధులు పెద్ద సంఖ్యలో హాజరై సదస్సును విజయవంతం చేయాలని కోరారు.

# కల్వకుర్తిలో గులాబీ గర్జన!

- **కాంగ్రెస్ 1000 రోజుల పాలనపై బీఆర్ఎస్ సమరభేరి**

**కల్వకుర్తి, సెప్టెంబర్ 5 (జనంసాక్షి):** కాంగ్రెస్ ప్రభుత్వం వెయ్యి రోజుల పాలనపై కల్వకుర్తి లో బీఆర్ఎస్ సమరభేరి మోగించింది. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయడంలో ప్రభుత్వం విఫలమైందని ఆరోపిస్తూ బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు భారీ ర్యాలీ నిర్వహించారు. మహబూబ్‌నగర్ చౌరస్తా నుంచి సాగిన ర్యాలీలో మహిళలు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. **'420 హామీలు ఏమయ్యాయి?'**, 'ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయాలి' అంటూ నినాదాలు చేస్తూ ప్లకార్డులు ప్రదర్శించారు.







**హామీలిచ్చి.. అధికారం దక్కించుకుని.. దాటవేత**

మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ మాట్లాడుతూ ఎన్నికల హామీలతో ప్రజలను నమ్మించి కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిందని, అనంతరం వాటి అమలును విస్మరించిందని ఆరోపించారు. రైతులు, మహిళలు, విద్యార్థులు, నిరుద్యోగులు, పేదల సమస్యల పరిష్కారంలో ప్రభుత్వం విఫలమైందని విమర్శించారు. ప్రజా సమస్యలపై ప్రశ్నిస్తే అణచివేత, హామీల అమలుపై అడిగితే దాటవేతే కాంగ్రెస్ వెయ్యి రోజుల పాలనగా మారిందని అన్నారు.

**హామీలపై ప్రభుత్వం సమాధానం చెప్పాలి...**

తెలంగాణ రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను ప్రభుత్వం వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. ప్రజా సమస్యలను పట్టించుకోకుండా పాలన సాగించడం సరికాదని, హామీల అమలుపై ప్రభుత్వం ప్రజలకు సమాధానం చెప్పాలని కోరారు.

**గులాబీ పోరాటం ఆగదు...**

మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ మాట్లాడుతూ ప్రజా సమస్యలపై బీఆర్ఎస్ పోరాటాన్ని మరింత ఉధృతం చేస్తామని తెలిపారు. ప్రజల కోసం, ప్రజల పక్షాన తమ పోరాటం నిరంతరం కొనసాగుతుందని అన్నారు. రాబోయే ఎన్నికల్లో బీఆర్ఎస్ తిరిగి అధికారంలోకి వస్తుందని, కల్వకుర్తిలో గులాబీ జెండా ఎగరడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు.

కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల మాజీ చైర్‌పర్సన్ రజిని సాయిచంద్, మాజీ మున్సిపల్ చైర్మన్ ఎడ్మ సత్యం, నియోజకవర్గ ముఖ్య నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, మహిళలు పాల్గొన్నారు. రానున్న రోజుల్లో ప్రజా సమస్యలపై మరిన్ని కార్యక్రమాలు నిర్వహిస్తామని నాయకులు ప్రకటించారు.

# కార్మిక నాయకుడు ఎల్లన్న అజాత శత్రువు..

- **ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి**



**రామచంద్రాపురం, సెప్టెంబర్ 5 (జనంసాక్షి):** కార్మికుల హక్కులు, సంక్షేమం కోసం చివరి శ్వాస వరకు పోరాడిన మహోన్నత నాయకుడు ఎల్లన్న అని పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి అన్నారు. ప్రత్యేక తెలంగాణ సాధన కోసం మలిదశ ఉద్యమంలోనూ ఆయన కీలక పాత్ర పోషించారని గుర్తుచేశారు.

తెల్లాపూర్ పరిధిలోని జి.ఎల్లయ్య ఎన్‌క్లేవ్‌లో శనివారం నిర్వహించిన ఎల్లన్న ప్రథమ వర్ధంతి కార్యక్రమానికి ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా హాజరై విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. పార్టీలకు అతీతంగా అందరి మన్ననలు పొందిన ఎల్లన్న అజాత శత్రువుగా నిలిచిపోయారని కొనియాడారు. ఆయన జీవితం ప్రతిఒక్కరికీ స్ఫూర్తిదాయకమన్నారు.

కార్యక్రమంలో మాజీ ఎంపీపీ దేవానందం, మాజీ కార్పొరేటర్ శంకర్‌యాదవ్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ విజయ్‌కుమార్, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు దేవేందర్ యాదవ్, మల్లారెడ్డి, ఎల్లన్న కుటుంబ సభ్యులు, కార్మిక సంఘాల ప్రతినిధులు, కార్మికులు పాల్గొన్నారు.

# విద్యా హక్కు చట్టం అవగాహన సదస్సును జయప్రదం చేయండి

- **విద్యార్థులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో హాజరుకావాలి**
- **ఐఎన్‌హెచ్‌ఆర్‌పీసీ రాష్ట్ర కో ఆర్డినేటర్ డా.డి.బాబు, మెదక్ జిల్లా ప్రధాన కార్యదర్శి శాంరాయినోళ్ల సంతోష్‌రావు**



**రేగోడ్, సెప్టెంబర్ 5 (జనంసాక్షి):** విద్యా హక్కు చట్టంపై ప్రజల్లో అవగాహన పెంపొందించేందుకు ఈ నెల 6న సంగారెడ్డి జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ స్టడీ సర్కిల్ భవన్‌లో మధ్యాహ్నం 1 గంటకు ఐఎన్‌హెచ్‌ఆర్‌పీసీ ఆధ్వర్యంలో నిర్వహించే అవగాహన సదస్సును విజయవంతం చేయాలని రాష్ట్ర కో ఆర్డినేటర్ డా. డి. బాబు, జిల్లా ప్రధాన కార్యదర్శి శాంరాయినోళ్ల సంతోష్‌రావు పిలుపునిచ్చారు.

శనివారం రేగోడ్ మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయం వద్ద మండల విద్యాధికారి గురునాథ్, పీఆర్టీయూ అధ్యక్షుడు అంజిబాబు, ప్రధాన కార్యదర్శి రాజు, ఉపాధ్యాయుల సమక్షంలో సదస్సు పోస్టర్‌ను విడుదల చేశారు. ఈ సందర్భంగా డా.బాబు మాట్లాడుతూ విద్య ప్రతి బాలుడి ప్రాథమిక హక్కు అని, దాని సమర్థవంతమైన అమలుకు ప్రజల్లో చైతన్యం అవసరమన్నారు. విద్యార్థుల రాజ్యాంగ హక్కులు, విద్యా హక్కు చట్టం అమలు తీరు, విద్యార్థులు, ఉపాధ్యాయుల హక్కుల పరిరక్షణ, విద్యారంగంలో ప్రభుత్వ బాధ్యత తదితర అంశాలపై సదస్సులో చర్చిస్తామని తెలిపారు. ఐఎన్‌హెచ్‌ఆర్‌పీసీ చైర్మన్, జేఎన్‌టీయూ ప్రొఫెసర్ నవోదయ సిద్ధార్థతో పాటు పలువురు ప్రొఫెసర్లు, విద్యావేత్తలు, మానవహక్కుల ప్రతినిధులు పాల్గొని ప్రసంగించనున్నట్లు వెల్లడించారు. విద్యార్థులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో హాజరై సదస్సును విజయవంతం చేయాలని కోరారు.

# బీరంగూడ డివిజన్ కాలనీల సమస్యలు పరిష్కరించాలి

## జోనల్ కమిషనర్ నారాయణ అమిత్ ఐఏఎస్‌కు శశిధర్ రెడ్డి వినతి



**అమీన్‌పూర్, సెప్టెంబర్ 5 (జనంసాక్షి):** బీరంగూడ డివిజన్ పరిధిలోని వివిధ కాలనీలలో పెండింగ్‌లో ఉన్న మౌలిక వసతుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరుతూ అమీన్‌పూర్ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు శశిధర్ రెడ్డి, కాలనీ వాసులతో కలిసి సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ శేరిలింగంపల్లి జోన్ జోనల్ కమిషనర్ నారాయణ అమిత్ ఐఏఎస్‌ను కలిశారు. ఈ సందర్భంగా బీరంగూడ డివిజన్ పరిధిలోని మల్లారెడ్డి కాలనీ, మారుతి నగర్ కాలనీ, లక్ష్మీ సాయి మెడోస్, వందనపురి కాలనీ, బీహెచ్ఎల్ మెట్రో, ఎన్ఎస్ఎల్ కాలనీ, లింగమయ్య కాలనీ, సృజన లక్ష్మీనగర్ కాలనీ, ఉసుకేబావి తదితర ప్రాంతాల్లో నెలకొన్న పలు సమస్యలను జోనల్ కమిషనర్ దృష్టికి తీసుకెళ్లారు. కాలనీలలో పెండింగ్‌లో ఉన్న అభివృద్ధి పనులను పరిశీలించి, ప్రజలకు ఇబ్బందులు కలగకుండా రోడ్లు, డ్రైనేజీ, పారిశుద్ధ్యం, ఇతర మౌలిక వసతుల సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని కోరారు. పెండింగ్ పనులకు అవసరమైన చర్యలు తీసుకుని పనులను సత్వరమే ప్రారంభించేలా చూడాలని విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు కాలనీ వాసులతో కలిసి సమస్యల వివరాలతో కూడిన వినతిపత్రాన్ని జోనల్ కమిషనర్ నారాయణ అమిత్ ఐఏఎస్‌కు అందజేశారు. సమస్యలను పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని అధికారులు హామీ ఇచ్చినట్లు శశిధర్ రెడ్డి తెలిపారు.

# ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు...



**ఉర్కొండ, సెప్టెంబర్ 05 (జనంసాక్షి);** ఉర్కొండ మండల కేంద్రంలోని స్థానిక శ్రీ వేంకట బాల్ రామయ్య పాఠశాలలో సర్వేపల్లి రాధాకృష్ణ గారి జయంతి సందర్భంగా వేడుకలు నిర్వహించారు. కార్యక్రమంలో పాల్గొన్న పాఠశాల చైర్మన్ సామల తిరుపతయ్య విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ ఉపాధ్యాయ వృత్తి ఎంతో విలువైనధని తెలిపారు. కార్యక్రమంలో పాఠశాల విద్యార్థులు ఉపాధ్యాయులను గౌరవంగా శాలువ మరియు మెమోంట్ తో సత్కరించారు. కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ సామల బాల్ రాజు , ప్రిన్సిపాల్ జార్జ్ జోసెఫ్, వైస్ ప్రిన్సిపాల్ రామ్ పెరుమాండ్ల మరియు ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

## ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవం



**అడ్డాకుల సెప్టెంబర్ 5 (జనంసాక్షి):**
అడ్డాకుల మండల కేంద్రంలో పీఎం శ్రీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. భారతదేశ మాజీ రాష్ట్రపతి డా. సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతిని పురస్కరించుకుని ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంఈఓ ప్రకాష్, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయురాలు జ్యోతి, మండల పాఠశాలల ఉపాధ్యాయుల బృందం సర్వేపల్లి రాధాకృష్ణన్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.
ఈ సందర్భంగా వివిధ మండల పాఠశాలల ఉపాధ్యాయులకు ఎంఈఓ ప్రకాష్, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయురాలు జ్యోతి వారికి శాలువలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యాయ బృందం తదితరులు పాల్గొన్నారు.

## ఎస్ఐఆర్ అనామలీస్, నో మ్యాపింగ్ ఓటర్లకు నోటీసులు జారీ చేయాలి

- **అదనపు కలెక్టర్ సంగీత**

**సంగారెడ్డి, సెప్టెంబర్ 5 (జనంసాక్షి):**
ఓటర్ల జాబితాలో గుర్తించిన ఎస్ఐఆర్ అనామలీస్, నో మ్యాపింగ్ ఓటర్లకు ఎలాంటి జాప్యం లేకుండా నోటీసులు జారీ చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) సంగీత అధికారులను ఆదేశించారు. ఈ నెల 5, 6, 12, 13 తేదీల్లో నిర్వహించే ప్రత్యేక ప్రచార కార్యక్రమాల్లో బూత్ లెవల్ అధికారులు (బీఎల్ఓలు) తప్పనిసరిగా పోలింగ్ కేంద్రాల్లో అందుబాటులో ఉండాలని సూచించారు. కలెక్టరేట్ లోని మినీ సమావేశ మందిరంలో శనివారం గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో నిర్వహించిన సమావేశంలో ఆమె మాట్లాడారు. రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి ఆదేశాల మేరకు అనామలీస్, నో మ్యాపింగ్ ఓటర్లకు బీఎల్ఓలు వేగంగా నోటీసులు జారీ చేయాలని తెలిపారు. నోటీసు అందుకున్న ఓటర్లు విచారణకు హాజరై సంబంధిత వివరాలు, అవసరమైన పత్రాలు సమర్పించాలని సూచించారు. ఓటరు కుటుంబ సభ్యులు కూడా అవసరమైన పత్రాలతో విచారణకు హాజరుకావచ్చని తెలిపారు.
నోటీసుల్లో విచారణకు సంబంధించిన స్థలం, తేదీ, సమయాన్ని స్పష్టంగా పేర్కొనాలని బీఎల్ఓలకు సూచించారు. ఎస్ఐఆర్ ప్రక్రియపై ఓటర్లకు పూర్తి అవగాహన కల్పించాలని, అవసరమైన గుర్తింపు పత్రాల్లో ఏదైనా ఒకదాని వివరాలను సమర్పించేలా సూచించాలని పేర్కొన్నారు.
ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణలో భాగంగా ఈ నెల 5, 6 తేదీల్లో మొదటి దశ, 12, 13 తేదీల్లో రెండో దశ ప్రత్యేక ప్రచార కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు అదనపు కలెక్టర్ తెలిపారు. ప్రతి పోలింగ్ కేంద్రంలో బీఎల్ఓలు, బూత్ లెవల్ ఏజెంట్లు (బీఎల్ఏలు) అందుబాటులో ఉంటారని చెప్పారు. ఓటర్లు తమ పోలింగ్ కేంద్రాలకు వెళ్లి ముసాయిదా ఓటర్ల జాబితాలో తమ పేరు, చిరునామా, ఇతర వివరాలను పరిశీలించుకోవాలని సూచించారు. తప్పులు, మార్పులు లేదా లోపాలు ఉంటే నిర్ణీత ఫారాల ద్వారా సవరణలకు దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. క్లెయిమ్‌లు, అభ్యంతరాలను సంబంధిత ఈఆర్ఓ, ఏఈఆర్ఓ కార్యాలయాల్లోనూ సమర్పించవచ్చని పేర్కొన్నారు. అర్హత కలిగిన ప్రతి పౌరుడు ప్రత్యేక ప్రచార కార్యక్రమాలను సద్వినియోగం చేసుకుని ఓటర్ల జాబితాను పరిశీలించుకోవాలని, అవసరమైన సవరణలకు సకాలంలో దరఖాస్తు చేసుకోవాలని అధికారులు సూచించారు. ఎన్నికల ప్రక్రియలో రాజకీయ పార్టీల ప్రతినిధులు సహకరించాలని అదనపు కలెక్టర్ కోరారు. సమావేశంలో సంగారెడ్డి ఆర్‌డీఓ రాజేందర్, ఈఆర్ఓలు, ఎన్నికల విభాగం అధికారులు, గుర్తింపు పొందిన వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు.



## విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దేది ఉపాధ్యాయులే....

- **చిట్కూల్ కేజీబీవీలో ఘనంగా ఉపాధ్యాయుల దినోత్సవ వేడుకలు**
- **ఉత్తమ ఉపాధ్యాయురాలు ఉమాదేవికి ఎస్పీ అభినందనలు**

**చిలప్‌చేడ్, సెప్టెంబర్ 05 (జనంసాక్షి):** సమాజ నిర్మాణంలో ఉపాధ్యాయుల పాత్ర ఎంతో కీలకమని మెదక్ జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాసరావు, ఐపీఎస్ అన్నారు. ఉపాధ్యాయుల దినోత్సవాన్ని పురస్కరించుకుని శనివారం చిట్కూల్ కేజీబీవీలో నిర్వహించిన వేడుకల్లో ఎస్పీ పాల్గొన్నారు. ఈ సందర్భంగా పాఠశాలలో విధులు నిర్వహిస్తున్న ఉపాధ్యాయులను శాలువాలతో సన్మానించి ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.
విద్యార్థులకు పాఠ్యాంశాలతో పాటు క్రమశిక్షణ, నైతిక విలువలు, సామాజిక బాధ్యతలను నేర్పిస్తూ వారి భవిష్యత్తును తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయుల పాత్ర మరువలేనిదని ఎస్పీ పేర్కొన్నారు. విద్యార్థుల విజయాల వెనుక ఉపాధ్యాయుల కృషి, మార్గదర్శకత్వం ఉంటుందని అన్నారు. జిల్లా ఉత్తమ ఉపాధ్యాయురాలిగా ఎంపికైన ఉమాదేవిని ఎస్పీ ప్రత్యేకంగా అభినందించి, విద్యారంగానికి ఆమె అందిస్తున్న సేవలను ప్రశంసించారు.
అనంతరం విద్యార్థినులతో ఎస్పీ ముఖాముఖిగా మాట్లాడి పోక్సో చట్టం, సైబర్ నేరాలు, మాదకద్రవ్యాలపై అవగాహన కల్పించారు. బాలికలు తమకు



ఎదురయ్యే ఇబ్బందులను పోలీసు అక్క దృష్టికి తీసుకురావాలని సూచించారు. ఆన్‌లైన్ మోసాల పట్ల అప్రమత్తంగా ఉండాలని, గుర్తుతెలియని వ్యక్తులతో వ్యక్తిగత వివరాలు, ఫొటోలు, పాస్‌వర్డ్‌లు, ఓటీపీలు పంచుకోవద్దని హెచ్చరించారు. మాదకద్రవ్యాలకు దూరంగా ఉంటూ మంచి భవిష్యత్తును నిర్మించుకోవాలని సూచించారు. విద్యార్థినుల విద్యాభ్యాసం, భవిష్యత్తు లక్ష్యాలను ఎస్పీ అడిగి తెలుసుకున్నారు. క్రమశిక్షణతో చదువుతూ ఉన్నత లక్ష్యాలను సాధించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో తూప్రాన్ డీఎస్పీ నరేందర్ గౌడ్, ఎంఈఓ, పాఠశాల అధ్యాపకులు, సీఐలు సందీప్‌రెడ్డి, రంగాకృష్ణ, ఎస్ఐ నర్సింలు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## కలం ప్రెస్ క్లబ్ నూతన కమిటీ ఏర్పాటు



**మెదక్ టౌన్, సెప్టెంబర్ 5 (జనంసాక్షి):** మెదక్ తెలంగాణ భవన్‌లో కలం ప్రెస్ క్లబ్ జిల్లా నూతన కమిటీని ఏకగ్రీవంగా ఏర్పాటు చేశారు. అధ్యక్షులుగా నాచారం చంద్రశేఖర్, ఉపాధ్యక్షులుగా ఆరట్ల అబ్రహం, జనరల్ సెక్రెటరీగా తొగిట సాయిరాజ్, కోశాధికారిగా కె. హరికాంత్, సలహాదారుగా ఎస్. నరేష్ ఎంపికయ్యారు. ఈ సందర్భంగా జర్నలిస్టుల సంక్షేమం, వృత్తిపరమైన సమస్యలు, ప్రజా సమస్యలను వెలుగులోకి తీసుకురావడంపై చర్చించారు. నూతన అధ్యక్షుడు చంద్రశేఖర్ మాట్లాడుతూ జర్నలిస్టుల భద్రత, సంక్షేమం, శిక్షణకు కృషి చేస్తామన్నారు. జనరల్ సెక్రెటరీ సాయిరాజ్ వాస్తవ నిర్ధారణతో నిష్పక్షపాత వార్తలు అందిస్తామని తెలిపారు. విద్య, వైద్యం, తాగునీరు, రహదారులు, పారిశుద్ధ్యం వంటి ప్రజా సమస్యలను బాధ్యతాయుతంగా వెలుగులోకి తీసుకువస్తామన్నారు. కార్యక్రమంలో జర్నలిస్టులు, మీడియా ప్రతినిధులు, శ్రేయోభిలాషులు పాల్గొని నూతన కమిటీకి అభినందనలు తెలిపారు.

## అంగడికిష్టాపూర్‌లో ఆధ్యాత్మిక సందడి



**మార్కుక్, సెప్టెంబర్ 5 (జనంసాక్షి):**



అంగడికిష్టాపూర్ గ్రామంలో శ్రీ దుర్గామాత విగ్రహ ప్రతిష్ఠా మహోత్సవాలు శనివారం వైభవంగా ప్రారంభమయ్యాయి. సెప్టెంబర్ 5 నుంచి 9 వరకు ఐదు రోజులపాటు వైదిక, ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహించనున్నారు. తొలిరోజు గణపతి పూజ, పుణ్యాహవాచనం, అంకురార్పణ, కలశారాధన, హోమాలు, ప్రత్యేక అభిషేకాలు, ధ్వజారోహణం నిర్వహించారు. వేదపండితుల మంత్రోచ్చారణలు, మంగళవాయిద్యాలతో గ్రామంలో భక్తి వాతావరణం నెలకొంది. మైసమ్మ, పోచమ్మ, ఎల్లమ్మ దేవతలకు బోనాల కార్యక్రమాలు నిర్వహించనున్నారు. ఆలయాన్ని విద్యుత్ దీపాలు, పుష్పాలతో అలంకరించారు. చివరి రోజు పలారం బండి ఊరేగింపు నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు.

**కేసీఆర్‌కు ఆహ్వానం...**

మాజీ సీఎం కేసీఆర్‌ను దుర్గమ్మ విగ్రహ ప్రతిష్ఠకు ఆహ్వానిస్తూ గ్రామ సర్పంచ్ కొండారెడ్డి ఆధ్వర్యంలో ఆయన వ్యవసాయ క్షేత్రంలో ఆహ్వాన పత్రిక అందించారు. కేసీఆర్ సానుకూలంగా స్పందించి, అమ్మవారి ప్రతిష్ఠకు హాజరవుతానని తెలిపినట్లు నిర్వాహకులు పేర్కొన్నారు. కార్యక్రమంలో డీసీసీబీ డైరెక్టర్ అంజిరెడ్డి, మాజీ ఎంపీపీ పాండుగౌడ్, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు కరుణాకర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా స్థాయి క్రీడల్లో జెడ్పీహెచ్‌ఎస్ వీరన్నపేట విద్యార్థుల ప్రతిభ



**చేర్యాల, సెప్టెంబర్ 05 (జనంసాక్షి):** ఎస్‌జీఎఫ్ జిల్లా స్థాయి క్రీడా పోటీలు సెప్టెంబర్ 2వ తేదీ నుండి 5వ తేదీ వరకు నిర్వహించిన పోటీలలో జెడ్పీహెచ్‌ఎస్ వీరన్నపేట విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని అండర్-14 బాలికల ఖో-ఖో - ద్వితీయ బహుమతి, అండర్-14 బాలికల కబడ్డీ - ప్రథమ బహుమతి, అండర్-17 బాలుర కబడ్డీ - ద్వితీయ బహుమతి, ఈ పోటీలలో పి. కార్తీక్ - అండర్-17 (ఖో-ఖో), వై. స్వరణ్ తేజ్ - అండర్-14 (ఖో-ఖో) బి. పవన్- అండర్-17 (కబడ్డీ), పి.స్విక్ - అండర్-17 (కబడ్డీ), ఎ. భానుశ్రీ - అండర్-17 (కబడ్డీ), శ్రావణి - అండర్-17 (కబడ్డీ), ఎ. స్థావిక - అండర్-14 (కబడ్డీ), జె. వామ్షిక - అండర్-14 (కబడ్డీ), పి. లక్ష్మీప్రియ - అండర్-14 (కబడ్డీ) ఉత్తమ ప్రతిభ కనబరిచారు.జెడ్పీహెచ్‌ఎస్ వీరన్నపేట విద్యార్థులు క్రీడా పోటీల్లో విశేష ప్రతిభ కనబరిచి పాఠశాలకు మంచి పేరు తీసుకురావడం ఈ పోటీల ద్వారా జిల్లా స్థాయికి ఎంపికైన విద్యార్థులకు ప్రత్యేక అభినందనలు తెలియజేస్తూ వారు రాబోయే పోటీలలో కూడా మరింత ప్రతిభ కనబరిచి ఉన్నత స్థాయిలో విజయాలు సాధించాలని ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు విద్యార్థులకు హృదయపూర్వక అభినందనలు తెలిపారు.

## వెయ్యి రోజుల్లో ప్రజల జీవితాల్లో వెలుగులు నింపాం



**సిద్ధిపేట, సెప్టెంబర్ 5 (జనంసాక్షి):** కాంగ్రెస్ ప్రభుత్వం వెయ్యి రోజుల పాలనలో అన్ని వర్గాల ప్రజల జీవితాల్లో వెలుగులు నింపిందని సిద్ధిపేట కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు అత్తు ఇమామ్ అన్నారు. ముస్తాబాద్ ఎక్స్‌రోడ్డులోని ఇందిరాగాంధీ విగ్రహం వద్ద కాంగ్రెస్ ఆధ్వర్యంలో బాణాసంచా కాల్చి, స్వీట్లు పంపిణీ చేశారు. బీఆర్ఎస్ పదేళ్ల పాలనలో చేసిన మోసాలను వివరిస్తూ 'దోఖా కార్డులు' పంపిణీ చేశారు.
ఈ సందర్భంగా ఇమామ్ మాట్లాడుతూ ఎన్నికల హామీలను అమలు చేస్తూ సీఎం రేవంత్‌రెడ్డి ప్రజాపాలనపై నమ్మకం కలిగించారని అన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన అప్పులను తీర్చుకుంటూనే రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్నారని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వాన్ని విమర్శించే బీఆర్ఎస్ నాయకులు ముందుగా పదేళ్ల పాలన, వెయ్యి రోజుల పాలనపై చర్చకు రావాలని సవాల్ విసిరారు. ప్రజలకు వాస్తవాలు తెలుసని, బీఆర్ఎస్ డ్రామాలను నమ్మే పరిస్థితి లేదన్నారు. వచ్చే మున్సిపల్ ఎన్నికల్లో సిద్ధిపేటలో కాంగ్రెస్ జెండా ఎగురవేస్తామని ధీమా వ్యక్తం చేశారు. కార్యక్రమంలో పలువురు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# జిన్నారం ప్రభుత్వ ఆసుపత్రికి గ్రహణం వీడేది ఎప్పుడు?

- ప్రజలకు అందుబాటులోకి వచ్చేది ఎప్పుడు అంటూ బిజెపి నాయకులు ధర్నా
- జిన్నారంలో ప్రారంభోత్సవానికి నోచుకోని 24 పడకల ప్రభుత్వ ఆసుపత్రి
- జిల్లాలో ఆరోగ్య మంత్రి ఉన్నాడా బిజెపి నాయకులు ఏదేవా...

**జిన్నారం, సెప్టెంబర్ 6 (జనంసాక్షి):** సంగారెడ్డి జిల్లా జిన్నారం మున్సిపల్ కేంద్రంలో కోటి 56 లక్షల నిధులతో నిర్మించిన 24 పడకల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మూడు సంవత్సరాలు గడుస్తున్న ప్రారంభోత్సవానికి నోచుకోకపోవడం దురదృష్టకరమని బిజెపి నాయకులు మండిపడ్డారు. బిజెపి మండల అధ్యక్షుడు జగన్ రెడ్డి ఆధ్వర్యంలో శనివారం బిజెపి నాయకులు ప్రాథమిక నూతన ఆరోగ్య కేంద్ర భవనాన్ని పరిశీలించారు. మండల అధ్యక్షుడు జగన్ రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ ప్రతాపరెడ్డిలు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కోటి యాభై ఆరు లక్షలతో 24 పడకల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాని గత ప్రభుత్వం నిర్మిస్తే మౌలిక వసుల కోసం మరో 20 లక్షలు నిధులు కేటాయించి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావలసిన బాధ్యతను మరిచిన కాంగ్రెస్ నాయకులు జిల్లాలో ఆరోగ్యం మంత్రి ఉన్నప్పటికీ కేవలం 20 లక్షల నిధులు కేటాయించక మూడు సంవత్సరాలుగా నూతన భవనం నిరుపయోగంగా మారిందని పాత భవనం శిథిలావస్థకు చేరిన ఇక్కడి కాంగ్రెస్ నాయకుల స్పందించకపోవడం పేదల పట్ల వారికి ఎంత ఎంత చిత్తశుద్ధి ఉందో అర్థమవుతుందని విమర్శించారు. నెల రోజుల్లో నూతన ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి నిధులు కేటాయించి ప్రారంభోత్సవం చేయాలని లేని పక్షంలో భారీ ఎత్తున బిజెపి ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు వెంకటేష్, సప్ప రాజేందర్‌రెడ్డి, జి శ్రీనివాస్ యాదవ్ రమ్మన్ సింగ్ వీరేష్ భిక్షపతి, శివరాజు, ప్రవీణ్, ఎల్లేష్ యాదవ్, ఇంకా కార్యకర్తలు పాల్గొన్నారు.





## జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా
# ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులు

**చిన్నశంకరంపేట, సెప్టెంబర్ 5 (జనంసాక్షి):** ఉపాధ్యాయ దినోత్సవం పురస్కరించుకుని మెదక్ జిల్లా ఉత్తమ ఉపాధ్యాయులుగా అవార్డ్ 2026 తెలంగాణ మోడల్ స్కూల్ చిన్న శంకరంపేట, చేగుంట, మెదక్ జిల్లాలో పనిచేస్తున్న సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయులు లింగమయ్య,డాక్టర్ మాతంగి రవిబాబు కి వరించింది. ఈ అవార్డును జిల్లా కలెక్టరేట్ భవనంలో మెదక్ కలెక్టర్ మేడం చేతుల మీదుగా అందుకున్నారు. మెదక్ డిస్ట్రిక్ట్ బెస్ట్ టీచర్ అవార్డు అందుకోవటం పట్ల కళాశాల ప్రిన్సిపల్ వాణి కుమారి,చంద్రకళ మరియు ఉపాధ్యాయ బృందంఅభినందించారు.

## నర్సారెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరిన అనంతల నరేందర్



**కొండపాక, సెప్టెంబర్ 5 (జనంసాక్షి):** కొండపాక మండలం మాజీ ఎంపీపీ అనంతల నరేందర్ కాంగ్రెస్ పార్టీలో చేరడం సంతోషకరమైన విషయమని మాట్లాడుతూ అన్నారు. అనంతరం మాజీ ఎమ్మెల్యే తూముకుంట నర్సింహారెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీ కడవకప్పు కోవడం కాంగ్రెస్ పార్టీకి ఎంతో బలమైన శక్తిగా ఎదుగుతుందని తూముకుంట నర్సారెడ్డి మాట్లాడుతూ తెలిపారు. ఈ కార్యక్రమంలో డిసిసి చైర్మన్ చిట్టి దేవేందర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## వినియోగదారులకు మెరుగైన సేవలందించాలి

- ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి



**అమీన్పూర్, సెప్టెంబర్ 05 (జనంసాక్షి):** వినియోగదారులకు నాణ్యమైన వస్తువులు అందించి మెరుగైన సేవలు అందించాలని ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి పేర్కొన్నారు. శనివారం బీరంగూడ గ్రీన్ ఫీల్డ్ కాలనీలో నూతనంగా ఏర్పాటు చేసిన ఓ వ్యాపార సంస్థను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వినియోగదారులకు నాణ్యమైన వస్తువులతో పాటు మెరుగైన సేవలు అందించినప్పుడు ఆ వ్యాపారం స్థిరంగా లాభసాటిగా సాగుతుందన్నారు. అందుకోసం వ్యాపారస్తులు వినియోగదారులతో మర్యాదపూర్వ కంగా వారికి కావలసిన సేవలను అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ నరసింహా గౌడ్, మాజీ ఎంపీపీ దేవానంద్, పటాన్చెరు మాజీ కార్పొరేటర్ శంకర్ యాదవ్ స్థానిక నాయకులు పాల్గొన్నారు.

## ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవం



**కృష్ణ, సెప్టెంబర్ 5, (జనంసాక్షి):** కృష్ణ మండలం శ్రీ జ్ఞాన సంగమ పాఠశాలలో శనివారం ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల వ్యవస్థాపకుడు గురుజాల్ శివరాజ్ పాటిల్ ముఖ్య అతిథిగా పాల్గొని ఉపాధ్యాయులకు ఉపాధ్యాయుల దినోత్సవం సందర్భంగా శుభాకాంక్షలు తెలిపారు.

విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయుల పాత్ర ఎంతో గొప్పదని, సమాజ నిర్మాణంలో వారి సేవలు చిరస్మరణీయమని అన్నారు. విద్యార్థులు, ఉపాధ్యాయులు ఉత్సాహంగా పాల్గొనడంతో పాఠశాలలో పండుగ వాతావరణం నెలకొంది. ఉపాధ్యాయులందరికీ ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.

# సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలి: న్యాయమూర్తి హేమలత

- పట్టుదలతో చదివి ఉన్నత శిఖరాలకు చేరాలి

**నర్సాపూర్ సెప్టెంబర్ 5 (జనంసాక్షి):** విద్యార్థులు పట్టుదలతో చదివి ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని న్యాయమూర్తి ఎం.హేమలత సూచించారు. నర్సాపూర్ మండల్ లీగల్ సర్వీసెస్ కమిటీ ఆధ్వర్యంలో నర్సాపూర్ మైనార్టీ గురుకుల పాఠశాల, జూనియర్ కళాశాలలో శనివారం న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థులకు న్యాయపరమైన అంశాలతోపాటు సైబర్ భద్రత, సామాజిక మాధ్యమాల బాధ్యతాయుత వినియోగంపై అవగాహన కల్పించారు. తల్లిదండ్రులు పిల్లలపై ఎన్నో ఆశలు పెట్టుకుంటారని, వారి ఆశయాలను నెరవేర్చేలా విద్యార్థులు కష్టపడి చదివి మంచి మార్కులు సాధించాలని సూచించారు. ఉపాధ్యాయులు బోధించే అంశాలను శ్రద్ధగా విని, క్రమశిక్షణతో విద్యను అభ్యసించాలని అన్నారు.

ప్రస్తుత పరిస్థితుల్లో సైబర్ నేరాలు పెరుగుతున్నందున విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించారు. సామాజిక మాధ్యమాల్లో వచ్చే అనుమానాస్పద లింకులను క్లిక్ చేయవద్దని, తెలియని వ్యక్తులకు వ్యక్తిగత సమాచారాన్ని అందించవద్దని సూచించారు. సైబర్ నేరాలకు పాల్పడి భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని హితవు పలికారు. ప్రతి ఒక్కరూ చట్టాలపై కనీస అవగాహన కలిగి ఉండాలని, తమ హక్కులు, బాధ్యతలను తెలుసుకోవాలని చెప్పారు. అవసరమైన సమయంలో న్యాయ సేవా సంస్థల ద్వారా అందించే ఉచిత న్యాయ సహాయాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.



**ఉపాధ్యాయులకు శుభాకాంక్షలు...**

ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకుని ఉపాధ్యాయులకు న్యాయమూర్తి హేమలత శుభాకాంక్షలు తెలిపారు. విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయుల పాత్ర ఎంతో కీలకమని పేర్కొన్నారు.కార్యక్రమంలో నర్సాపూర్ మండల విద్యాధికారి తారా సింగ్, లీగల్ సర్వీసెస్ న్యాయవాది రాజు నాయక్, సీనియర్ మహిళా న్యాయవాది స్వరూప రాణి, లోక్ అదాలత్ బెంచ్ సభ్యుడు, న్యాయవాది మధు శ్రీ శర్మ, కళాశాల ప్రిన్సిపల్ మురళి, ఉపాధ్యాయులు, విద్యార్థులు, లీగల్ సర్వీసెస్ సిబ్బంది పాల్గొన్నారు.

## కాంగ్రెస్ వెయ్యి రోజుల పాలనపై బీఆర్ఎస్ సూటిప్రశ్న



**నర్స, సెప్టెంబర్ 05 (జనంసాక్షి):** నర్సమండలంలో బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొని కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి వెయ్యి రోజుల అవుతున్న ఎలాంటి అభివృద్ధి పనులు చేయకుండా, కాలయాపన చేయడాన్ని వ్యతిరేకిస్తూ భారీగా ర్యాలీ నిర్వహించారు. మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు మహేశ్వర్ రెడ్డి మాట్లాడిన అనంతరం, మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి మాట్లాడుతు ఒక రైతు చనిపోతే పెద్ద దిక్కుగా ప్రభుత్వం అధిచిన రైతు భీమా పథకాన్ని,ఎలా ఆపేస్తారు అంటూ, వ్యవసాయానికి సరిపడా కరెంటు కూడా ఇవ్వలేని ప్రభుత్వాన్ని రామ్మోహన్ రెడ్డి సూటి ప్రశ్న వేశారు. తెలంగాణ రాష్ట్రం పట్ల ఆత్మవిశ్వాసం లేని నువ్వు రాష్ట్ర ప్రజల సొమ్ముతో, ఎలాంటి అధికారం లేని నిఅన్నలకు పోలీస్ బందోబస్తు ఎలా ఇస్తావ్ అని ప్రశ్నించారు, అబద్ధపు హామీలతో ప్రజలను మోసంచేసి గద్దెనెక్కిన నీకు ఈసారి ప్రజలు బుద్ధి చెప్పే టైం వస్తుందని కేసీఆర్‌ను తిట్టే హక్కు నీలాంటి వాళ్లకు లేదని మాటలు జాగ్రత్త అని హెచ్చరించారు. కార్యక్రమంలో నాయకులు మండల అన్ని గ్రామాల కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఐలమ్మ విగ్రహ స్థాపనకు భూమి పూజ



**నారాయణపేట, సెప్టెంబర్ 5 (జనంసాక్షి):** తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు వీరనారి చాకలి ఐలమ్మ విగ్రహ ఏర్పాటుకు నారాయణపేట మండలం కోటకొండలో రజక సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం భూమిపూజ నిర్వహించారు. రజక సంఘం జిల్లా అధ్యక్షుడు చంద్రశేఖర్, సర్పంచ్ వెంకట్రాములు, సీపీఐ (ఎంఎల్) జిల్లా కార్యదర్శి బి. రాము, బీజేపీ నాయకులు కెంచె శ్రీనివాస్, సీపీఎం నాయకులు గోపాల్ ఐలమ్మకు నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దొరలు, భూస్వాములు, రజాకార్ల దోపిడీకి వ్యతిరేకంగా సాగిన రైతాంగ పోరాటంలో ఐలమ్మ పాత్ర చిరస్మరణీయమన్నారు. ఆమె పోరాట స్ఫూర్తి తెలంగాణ సమాజానికి దిక్సూచిగా నిలిచిందన్నారు. విగ్రహ స్థాపనకు ముందుకొచ్చిన కోటకొండ రజక సంఘం నాయకులను అభినందించారు. కార్యక్రమంలో వివిధ పార్టీల నాయకులు, రజక సంఘం నాయకులు, వార్డు సభ్యులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయులను సన్మానించిన రెవెన్యూ సిబ్బంది



**నర్వ, సెప్టెంబర్ 05 (జనంసాక్షి):** ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా నర్వ మండలం సీపూర్ గ్రామంలో గల ప్రాథమిక పాఠశాలలో గల ప్రధాన ఉపాధ్యాయులు జనార్దన్, ఉపాధ్యాయులు నవీన్‌లకు సార్ పోగ్రామ్‌లో భాగంగా గ్రామానికి వచ్చిన మండల రెవిన్యూ కార్యాలయంలో పనిచేస్తున్న సీనియర్ అసిస్టెంట్ శ్రీశైలం, జూనియర్ అసిస్టెంట్ వెంకటేష్లు ఉపాధ్యాయులను సన్మానించారు,అనంతరం శ్రీశైలం మాట్లాడుతూ గురువుల పట్ల విద్యార్థులు ఎలా నడుచుకోవాలో వివరించి గురువులందరికి శుభాకాంక్షలు తెలియచేశారు.

## విద్యార్థులకు ఇచ్చిన హామీలు నిలబెట్టుకోవాలి



**జడ్చర్ల, సెప్టెంబర్ 5 (జనంసాక్షి):** కాంగ్రెస్ ప్రభుత్వం విద్యార్థులకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని డిమాండ్ చేస్తూ శనివారం జడ్చర్ల పట్టణంలో బీ.ఆర్.ఎస్.వి ఆధ్వర్యంలో విద్యార్థులు భారీ ర్యాలీ నిర్వహించారు. పాతబజార్ గాంధీ విగ్రహం నుండి సిగ్నల్ గడ్డ చౌరస్తా వరకు సాగిన ర్యాలీలో విద్యార్థులు ప్లకార్డులతో నిరసన తెలిపారు. ఫీజు రీయింబర్స్‌మెంట్ విడుదల, ఉచిత స్కూటీలు, నిరుద్యోగ భృతి, రూ. 5 లక్షల భరోసా కార్డుల అమలుతో పాటు పాలిటెక్నిక్ విద్యార్థులకు నష్టం కలిగించే జీవో 97ను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో బీ.ఆర్.ఎస్.వి జిల్లా కన్వీనర్ కోట్ల నవీన్ చంద్ర రెడ్డి, జడ్చర్ల నియోజకవర్గ అధ్యక్షుడు సాయినాథ్ రెడ్డి, నాయకులు నాగిరెడ్డి, ప్రణీల్ చందర్, బాలు ముదిరాజు, శివ ముదిరాజ్, సోహైల్ సల్మాన్, శ్రీకాంత్, శివ, షాజిబ్, వర్షిత్, హర్షవర్ధన్, ప్రజిత్, విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రజల భద్రతే పోలీసుల ప్రథమ కర్తవ్యం...

- **చిలప్‌చేడ్ పోలీస్‌స్టేషన్‌లో ఎస్పీ వార్షిక తనిఖీ**
- **సైబర్ నేరాలు, డ్రగ్స్‌పై గ్రామస్థాయిలో విస్తృత అవగాహన కల్పించాలి**
- **సీసీ కెమెరాలు, బీట్ వ్యవస్థను బలోపేతం చేయాలి**





**చిలప్‌చేడ్, సెప్టెంబర్ 5 (జనంసాక్షి):** పోలీస్‌స్టేషన్లలో సమర్థవంతమైన పోలీసింగ్‌తో పాటు రికార్డుల నిర్వహణ, పెండింగ్ కేసుల దర్యాప్తుపై ప్రత్యేక దృష్టి సారించాలని మెదక్ జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాసరావు, ఐపీఎస్ సూచించారు. వార్షిక తనిఖీల్లో భాగంగా శనివారం చిలప్‌చేడ్ పోలీస్ స్టేషన్‌ను ఆయన తనిఖీ చేశారు. స్టేషన్ ఆవరణలో మొక్క నాటిన ఎస్పీ, అనంతరం పోలీస్ సిబ్బంది కిట్‌ను పరిశీలించారు. స్టేషన్ నిర్వహణ, నేరాల దర్యాప్తు, రికార్డులు, సిబ్బంది పనితీరు, పెండింగ్ కేసుల పురోగతిని సమీక్షించారు. ఎఫ్ఐఆర్‌లు, స్టేషన్ డైరీలు, రౌడీషీట్లు, సస్పెక్ట్‌షీట్లు, బీట్ బుక్స్, సీజ్ ప్రాపర్టీ రికార్డులు, వారెంట్ల అమలు, సీసీటీఎన్ఎస్, ఈ-సాక్ష్య నమోదును పరిశీలించారు. పెండింగ్ లేకుండా రికార్డులను ఎప్పటికప్పుడు నవీకరించాలని, బాధితులకు సత్వర న్యాయం అందేలా నాణ్యమైన, పారదర్శక దర్యాప్తు చేపట్టాలని ఆదేశించారు. స్టేషన్‌కు వచ్చే ప్రజలతో మర్యాదగా వ్యవహరించి, వారి సమస్యలను ఓర్పుతో విని చట్టపరమైన సహాయం అందించాలని సూచించారు. గ్రామస్థాయిలో పోలీసింగ్‌ను మరింత పటిష్టం చేయాలని, దుకాణాలు, వ్యాపార సంస్థలు, ప్రధాన కూడళ్లలో సీసీ కెమెరాల ఏర్పాటును ప్రోత్సహించాలని అన్నారు. సైబర్ నేరాలు, మాదకద్రవ్యాల దుష్పరిణామాలపై ప్రతి గ్రామంలో విస్తృత అవగాహన కల్పించాలని ఆదేశించారు. రౌడీషీటర్లు, అనుమానితుల కదలికలపై నిఘా కొనసాగిస్తూ బీట్ వ్యవస్థను సమర్థవంతంగా అమలు చేయాలన్నారు. సిబ్బంది సమస్యలను అడిగి తెలుసుకున్న ఎస్పీ, క్రమశిక్షణతో ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని సూచించారు. అత్యవసర పరిస్థితుల్లో వెంటనే డయల్ 112కు సమాచారం అందించాలని ప్రజలను కోరారు. తనిఖీలో డీఎస్పీ నరేందర్‌గౌడ్, సీఐలు సందీప్‌రెడ్డి, రంగాకృష్ణ, ఎస్ఐ నర్సింలు, సిబ్బంది పాల్గొన్నారు.

# న్యాయవాదులు ఆరోగ్యం పై శ్రద్ధ చూపించాలి...

- **జిల్లా ప్రధాన న్యాయమూర్తి బకారాజు శ్రీనివాసరావు**
- **వనపర్తి కోర్టు ప్రాంగణంలో వైద్య శిబిరం**







**వనపర్తి బ్యూరో, సెప్టెంబర్ 5 (జనంసాక్షి):** వనపర్తి బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో వనపర్తి కోర్టు ప్రాంగణంలో న్యాయవాదులు, కోర్టు సిబ్బంది, పోలీసు సిబ్బంది, వారి కుటుంబ సభ్యుల ఆరోగ్య పరిరక్షణను దృష్టిలో ఉంచుకుని ప్రత్యేక వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ వైద్య శిబిరాన్ని జిల్లా ప్రధాన న్యాయమూర్తి బకారాజు శ్రీనివాసరావు, పోక్సో కోర్టు న్యాయమూర్తి కోట్ల లావణ్య, ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి కలార్చన, డీఎంహెచ్వో భాస్కర్ నాయక్ ముఖ్య అతిథులుగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా న్యాయమూర్తులు మాట్లాడుతూ.. విధి నిర్వహణలో నిరంతరం ఒత్తిడికి లోనయ్యే న్యాయవాదులు, కోర్టు సిబ్బంది, పోలీసు సిబ్బంది తమ ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని సూచించారు. ఆరోగ్య సమస్యలను ప్రారంభ దశలోనే గుర్తించి తగిన వైద్య చికిత్స పొందడం ద్వారా అనేక అనారోగ్య సమస్యలను నియంత్రించవచ్చని తెలిపారు. ప్రతి ఒక్కరూ క్రమం తప్పకుండా ఆరోగ్య పరీక్షలు చేయించుకోవడం అవసరమని పేర్కొన్నారు. వైద్య శిబిరంలో రక్తంలో చక్కెర స్థాయిల జిఆర్‌విఎస్ పరీక్ష, రక్తపోటు (బీపీ) పరీక్ష, ఈసీజీ, 2డీ ఎకో వంటి ముఖ్యమైన వైద్య పరీక్షలను నిర్వహించారు. అదేవిధంగా కంటి పరీక్షలు కూడా చేపట్టారు. కార్డియాలజీ, న్యూరాలజీ, ఆర్థోపెడిక్స్, డెర్మటాలజీ, డెంటల్, జనరల్ మెడిసిన్ తదితర విభాగాలకు చెందిన వైద్య నిపుణులు అందుబాటులో ఉండి అవసరమైన వారికి వైద్య సలహాలు, సూచనలు అందించారు. ఈ శిబిరాన్ని న్యాయవాదులు, కోర్టు సిబ్బంది, పోలీసు సిబ్బంది మరియు వారి కుటుంబ సభ్యులు సద్వినియోగం చేసుకున్నారు. వివిధ రకాల ఆరోగ్య పరీక్షలు నిర్వహించి, అవసరమైన వారికి వైద్యపరమైన సూచనలు అందించడం ద్వారా శిబిరం ఉపయోగకరంగా నిలిచింది. ఈ కార్యక్రమం విజయవంతంగా నిర్వహించేందుకు వనపర్తి బార్ అసోసియేషన్ అధ్యక్షులు కిరణ్ కుమార్, జనరల్ సెక్రటరీ రమణతో పాటు బార్ అసోసియేషన్ ప్రతినిధులు, న్యాయవాదులు, కోర్టు సిబ్బంది తదితరులు సహకరించారు. న్యాయవాదులు, వారి కుటుంబ సభ్యుల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని ఇలాంటి వైద్య శిబిరాలను నిర్వహించడం అభినందనీయమని పలువురు పేర్కొన్నారు.

## మహమ్మాయి దేవి ఆలయ నిర్మాణానికి రూ.50 వేల సాయం



**నంగునూర్, సెప్టెంబర్ 5 (జనంసాక్షి):** రాజ్‌గోపాల్‌పేట్ గ్రామంలో నిర్మిస్తున్న శ్రీ మహమ్మాయి దేవి ఆలయానికి మాజీ మంత్రి, స్థానిక ఎమ్మెల్యే తన్నీరు హరీష్‌రావు రూ.50 వేల ఆర్థిక సాయం అందించారు. ఆలయ నిర్మాణానికి సహకరించాలని విశ్వబ్రాహ్మణ సంఘం నాయకులు, ఆలయ నిర్వాహకులు ఇటీవల హరీష్‌రావును కోరారు. స్పందించిన ఆయన శనివారం క్యాంపు కార్యాలయానికి వారిని పిలిపించి ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఆధ్యాత్మిక కార్యక్రమాలకు తనవంతు సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని హరీష్‌రావు తెలిపారు. భవిష్యత్తులో ఆలయ నిర్మాణానికి అవసరమైన సహాయాన్ని అందిస్తానని హామీ ఇచ్చారు. వెంటనే స్పందించి ఆర్థికసహాయం అందించిన హరీష్‌రావుకు ఆలయ నిర్వాహకులు, గ్రామనాయకులు కృతజ్ఞతలు తెలిపారు.

## గౌతాపూర్ ప్రాథమిక పాఠశాలలో ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు

- **విద్యార్థులకు షూల పంపిణీ**



**బాలానగర్, సెప్టెంబర్ 05(జనంసాక్షి):** మహబూబ్‌నగర్ జిల్లా బాలానగర్ మండలం గౌతాపూర్ గ్రామ ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు.డా, సర్వేపల్లి రాధకృష్ణ చిత్రపటానికి పూలమాలావేసి నివాళ్ళులు అర్పించి, ఆయన సేవలను కొనియాడారు. ఈ సందర్భంగా పాఠశాలలో చదువుతున్న విద్యార్థినీ, విద్యార్థులకు గ్రామ సర్పంచ్, ఉప సర్పంచ్, వార్డు సభ్యులు, పంచాయతీ కార్యదర్శి, ఉపాధ్యాయురాళ్ల, చేతుల మీదుగా షూలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ తాళ్ల ప్రకాష్ గౌడ్ మాట్లాడుతూ.. విద్యార్థుల భవిష్యత్తుకు ఉపాధ్యాయులు వేసే పునాది ఎంతో కీలకమని, గురువులను గౌరవించడం మన సంస్కృతి అని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి పంచాయతీ తరపున తమ వంతు సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ పెద్దోని యాదయ్య, వార్డు సభ్యులు శ్యామల రామకృష్ణ, పంచాయతీ కార్యదర్శి నరేష్ , ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయురాళ్లు గీత, విజ్ఞత, వీణ, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## వెయ్యి రోజుల కాంగ్రెస్ పాలనకు వ్యతిరేకంగా బిఆర్ఎస్వి విద్యార్థుల ర్యాలీ

- **ఫీజు రీయింబర్స్‌మెంట్ విడుదల చేయాలి.. జి ఓ 97 రద్దు చేయాలి**




**వనపర్తి బ్యూరో, సెప్టెంబర్ 5 (జనంసాక్షి):** కాంగ్రెస్ ప్రభుత్వం వెయ్యి రోజుల పాలనలో విద్యార్థులు, యువత, నిరుద్యోగులకు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా మోసం చేసిందని వనపర్తి జిల్లా అధ్యక్షుడు హేమంత్ ముదిరాజ్ ఆరోపించారు. ప్రభుత్వ వైఫల్యాలను నిరసిస్తూ శుక్రవారం వనపర్తిలో ఆయన ఆధ్వర్యంలో విద్యార్థులు, నిరుద్యోగ యువతతో భారీ ర్యాలీ నిర్వహించారు.ఈ సందర్భంగా హేమంత్ ముదిరాజ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో విద్యార్థులు కీలక పాత్ర పోషించారని, అయితే కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత విద్యార్థులు, యువత సమస్యలను పట్టించుకోవడం లేదని విమర్శించారు. ఎన్నికల సమయంలో ప్రకటించిన రెండు లక్షల ఉద్యోగాల భర్తీ, రూ.4 వేల నిరుద్యోగ భృతి, విద్యార్థినులకు స్కూటీలు, రూ.5 లక్షల విద్యా భరోసా కార్డు, యూత్ కమిషన్, రూ.10 లక్షల వడ్డీలేని రుణాలు వంటి హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు.విదేశీ విద్యకు అర్హులైన ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ విద్యార్థులకు రూ.25 లక్షల ఆర్థిక సాయం అందించాలని, విద్యారంగానికి బడ్జెట్ కేటాయింపులు పెంచాలని కోరారు. ఫీజు రీయింబర్స్‌మెంట్, పెండింగ్‌లో ఉన్న స్కాలర్‌షిప్‌ల బకాయిలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. పాలిటెక్నిక్ విద్యార్థుల భవిష్యత్తుపై ప్రభావం చూపుతున్న జీవో 97ను తక్షణమే రద్దు చేయాలని కోరారు.కాంగ్రెస్ ప్రభుత్వ వెయ్యి రోజుల పాలనకు వ్యతిరేకంగా నియోజకవర్గంలో నిర్వహిస్తున్న నిరసన కార్యక్రమాల్లో భాగంగానే విద్యార్థులు, నిరుద్యోగ యువతతో ఈ ర్యాలీ నిర్వహించినట్లు నాయకులు తెలిపారు. శాంతియుతంగా కొనసాగుతున్న నిరసనను పోలీసులు అడ్డుకునే ప్రయత్నం చేశారని, అయినప్పటికీ విద్యార్థులు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొని తమ నిరసనను కొనసాగించారని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ వై వనపర్తి ఇన్‌చార్జి సూర్యవంశం గిరి, బిఆర్ఎస్ సోషల్ మీడియా ఇన్‌చార్జి సునీల్ వాల్మీకి, శివ గౌడ్, సిరివాటి శంకర్, జిల్లా అధ్యక్షుడు గట్టు యాదవ్, మాజీ కౌన్సిలర్ ఉంగులం తిరుమల్ తదితరులు పాల్గొన్నారు. జిల్లా అధికార ప్రతినిధి వాకిటి శ్రీధర్, పట్టణ అధ్యక్షుడు రమేష్ గౌడ్, ప్రేమనాథ్ రెడ్డి, చిట్యాల రాము, గాలిగల్ల క్రాంతికుమార్, జీవీ ప్రసాద్, విజయ్ మోహన్, అలీమ్, జోయబ్ హుస్సేన్, యుగంధర్ రెడ్డి, లక్ష్మణ్ గౌడ్, నాగరాజ్, బేధడి కుమార్, ఇమ్రాన్, మునికుమార్, అస్లాం, అఖిలేందర్, చంద్రశేఖర్, మంద రాము, రవి, సంతోష్‌తో పాటు పలువురు, నాయకులు, కౌన్సిలర్లు, మాజీ కౌన్సిలర్లు, యువజన నాయకులు, విద్యార్థులు, వివిధ మండలాల నాయకులు, సర్పంచులు పాల్గొన్నారు.

# మిడ్జిల్ అభివృద్ధికి మరో ముందడుగు... నూతన బస్టాండ్‌కు భూమిపూజ

- ఎమ్మెల్యే జనంపల్లి అనిరుద్‌రెడ్డి



**మిడ్జిల్, సెప్టెంబర్ 5(జనంసాక్షి):** మిడ్జిల్ ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యాలు కల్పించాలనే లక్ష్యంతో నూతన బస్టాండ్ నిర్మాణానికి శ్రీకారం చుట్టినట్లు ఎమ్మెల్యే జనంపల్లి అనిరుద్‌రెడ్డి తెలిపారు. మండల కేంద్రంలో నూతన బస్టాండ్ నిర్మాణానికి శనివారం ఆయన భూమిపూజ నిర్వహించారు. మాజీ మంత్రి ఉత్తమ పార్లమెంటేరియన్ సూదిని జైపాల్‌రెడ్డి జ్ఞాపకార్థంగా చేపడుతున్న ఈ నిర్మాణ పనులకు ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి శంకుస్థాపన చేశారు.
నూతన బస్టాండ్ అందుబాటులోకి వస్తే మండల కేంద్రానికి వచ్చే ప్రయాణికులతో పాటు వివిధ గ్రామాల ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యాలు అందుబాటులోకి వస్తాయని ఎమ్మెల్యే అన్నారు. బస్టాండ్ నిర్మాణంతో మండల కేంద్రం అభివృద్ధికి మరింత ఊతం లభిస్తుందని పేర్కొన్నారు. బస్టాండ్ నిర్మాణానికి భూమిపూజ జరగడంపై స్థానికులు హర్షం



వ్యక్తం చేశారు. ముందుగా అంబేద్కర్ విగ్రహానికి ఎమ్మెల్యే కులమాలవేసి శంకుస్థాపన చేశారు. అనంతరం బిఆర్ఎస్ పార్టీ నుంచి బైరంపల్లి గ్రామానికి చెందిన కొందరు నాయకులు ఎమ్మెల్యే సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు వారికి కండువా కప్పి ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి పార్టీలోకి ఆహ్వానించారు.
కార్యక్రమంలో మార్కెట్ కమిటీ ఛైర్పర్సన్ జ్యోతి అల్వాల్‌రెడ్డి, మాజీ జెడ్పీటీసీ రబ్బాని, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు గౌస్, సర్పంచ్ లు ఎడ్ల శంకర్,శ్రీశైలం యాదవ్,నాగరాజు,మిడ్జిల్ మాజీ సర్పంచ్ శారద వెంకటయ్య,సంపత్, శివ, తహసీల్దార్ రాఘవేందర్‌రెడ్డి,ఎంపీడీఓ లక్ష్మణ్ రాథోడ్,ఎస్ఐ శ్రీనివాస్‌యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## మహిళా సంఘాలకు రూ.కోటి రుణాలు మంజూరు



**తెలకపల్లి, సెప్టెంబర్ 5, (జనంసాక్షి):** మహిళా సంఘాల కోటి రూపాయలు మంజూరు చేసి వారి ఆర్థికాభివృద్ధికి బ్యాంక్ ఆఫ్ బరోడా తెలకపల్లి శాఖ చేయూత నందించిందని బ్యాంకు మేనేజర్ రవి కుమార్ తెలిపారు. శనివారం సందర్భంగా వారు మాట్లాడుతూ వివిధ స్వయం ఉపాధి, జీవనోపాధి కార్యక్రమాల కోసం మహిళా సంఘాలకు రుణాలను కల్పించిందని వాటిని సద్వినియోగం చేసుకుని ఆదాయాభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు. మహిళలు ఆర్థికంగా స్వావలంబన సాధించేలా బ్యాంకు తరపున సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు. రుణాలు మంజూరు చేయడం పట్ల మహిళా సంఘాల సభ్యులు హర్షం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో సెర్ప్ సిబ్బంది మల్లేష్, నాగేష్‌తో పాటు మహిళా సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

## హలో రెడ్డి... చలో ఇందిరా పార్క్...

- 1000 కోట్లతో రెడ్డి కార్పోరేషన్ ఏర్పాటు చేయాలి
- రెడ్డి జాగృతి రాష్ట్ర ఉపాధ్యక్షులు కొండకింది మాధవరెడ్డి



**నాగర్‌కర్నూల్, సెప్టెంబర్ 5 (జనంసాక్షి):**
ఈనెల 8న హలో రెడ్డి చలో ఇందిరా పార్కు అనే నినాదంతో హైదరాబాదులోని ఇందిరాపార్కు దగ్గర ధర్నా నిర్వహిస్తున్నట్లు. రెడ్డి జాగృతి రాష్ట్ర ఉపాధ్యక్షులు కొండకింది మాధవరెడ్డి తెలిపారు. 1000 కోట్లతో రెడ్డి కార్పొరేషన్ పాలకవర్గాన్ని ఏర్పాటు చేయాలని రైతు భీమా అనే ప్రభుత్వం కొనసాగించాలని, రైతు బీమాని ప్రభుత్వం కొనసాగించాలని అదేవిధంగా ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్లు ప్రభుత్వం అన్ని విభాగాల్లో అమలు చేయాలని తదితర డిమాండ్లతో కూడిన ధర్నాను నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ ధర్నాను ప్రతి ఒక్క రెడ్డి బిడ్డ హాజరై విజయవంతం చేయాలని ఆయన కోరారు.

## శ్రీవాణి హైస్కూల్లో ఘనంగా జాతీయ ఉపాధ్యాయ దినోత్సవం

- సమాజానికి వెలుగు రేఖలు ఉపాధ్యాయులు - ప్రిన్సిపాల్



**ఆత్మకూర్, సెప్టెంబర్ 5 (జనంసాక్షి):** వనపర్తి జిల్లా ఆత్మకూరు పట్టణంలోని శ్రీవాణి హైస్కూల్లో శనివారం జాతీయ ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు.
ఈ కార్యక్రమానికి పాఠశాల కరస్పాండెంట్ టి.జె. సాయి చరణ్, ప్రిన్సిపాల్ లత, గంగాధర్, అంజనీ, పాఠశాల అడ్వైజర్ డాక్టర్ రాములు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.
ఈ సందర్భంగా పాఠశాల 10వ తరగతి విద్యార్థులు ఉపాధ్యాయులను ఆత్మీయంగా సన్మానించుకున్నారు. గురుదక్షిణగా తీపి జ్ఞాపకాలకు గుర్తుగా మెమొంటోలు, ఫోటో ఫ్రేమ్‌లను అందించారు. ఉపాధ్యాయులకు క్రీడలు నిర్వహించి గెలిచిన వారికి బహుమతులు అందజేశారు. ఉపాధ్యాయుల ఫోటోలు, కార్యక్రమాలను వీడియో రూపంలో స్మార్ట్ డిజిటల్ టీవీ ద్వారా ప్రదర్శించి అందరినీ ఆనందపరిచారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు శాంత, చైతన్య, నాగలక్ష్మి, సువర్ణ, రుచి, తెలుగు తిరుమలేష్, రాజశేఖర్, వెంకటేష్ గౌడ్, నసీమ్, సుభాశీష్, విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## రైతు బీమాను తక్షణమే కొనసాగించాలి



**నర్సాపూర్, సెప్టెంబర్ 5 (జనంసాక్షి):** రైతు కుటుంబాలకు భరోసాగా నిలిచిన రైతు బీమా పథకాన్ని ప్రభుత్వం వెంటనే పునరుద్ధరించాలని తెలంగాణ రైతు రక్షణ సమితి జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ చంద్రశేఖర్ మిర్యాల డిమాండ్ చేశారు. గత నెల 13వ తేదీ అర్ధరాత్రి వరకు అమల్లో ఉన్న పథకాన్ని అనంతరం నిలిపివేశారని తెలిపారు. రైతు మరణిస్తే కుటుంబానికి రూ.5 లక్షల బీమా సొమ్ము అందేదని, గతంలో పది రోజుల్లోనే ఖాతాలో జమయ్యేదని పేర్కొన్నారు. రైతు రాష్ట్ర ఆర్థిక వ్యవస్థకు వెన్నెముకని, రైతు కుటుంబాల భవిష్యత్తుకు భరోసా కల్పించే ఈ పథకాన్ని ఎలాంటి జాప్యం లేకుండా కొనసాగించాలని ప్రభుత్వాన్ని కోరారు.

## గుడెబల్లూర్‌లో ఘనంగా శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు

- వేషధారణలతో ఆకట్టుకున్న చిన్నారులు
- ఉత్సాహంగా ఉట్టి కొట్టే కార్యక్రమం



**కృష్ణ, సెప్టెంబర్ 5 (జనంసాక్షి):**
మండలం గుడెబల్లూర్ గ్రామంలో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలను శనివారం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీ స్వయంభూ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవాలయము నుండి విద్యార్థినీ విద్యార్థులు వివిధ వేషాధారణలతో కోలాటం వేసుకుంటూ ఊరేగింపు నిర్వహించారు. ఈ ఊరేగింపు గ్రామంలోని ప్రధాన వీధుల గుండా తిరుగుతూ ఉట్టి కొట్టే ప్రాంగణానికి చేరుకున్నారు. అక్కడ సాయంత్రం 6:30 గంటల ప్రాంతంలో ఉట్టి కొట్టే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థిని విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని రంగులు చల్లుకున్నారు. ఈ కార్యక్రమంలో గుడెబల్లూర్ సర్పంచ్ మహాదేవమ్మ ,ఉపసర్పంచ్, మాజీ ఎంపీటీసీలు,కరస్పాండెంట్ బి. నర్సిములు, అధ్యక్షులు ప్రహ్లాద రెడ్డి, పేరెంట్ కమిటీ అధ్యక్షులు పూజారి లక్ష్మణ, మాగనూర్, మార్గదర్శి విద్యాలయ ప్రిన్సిపల్ ప్రసాద్ రెడ్డి, గుడెబల్లూర్
ర్ మార్గదర్శి ఉన్నత పాఠశాల ప్రిన్సిపాల్ భీమ్ రెడ్డి, వైస్ ప్రిన్సిపల్ శ్రీలత, ఉపాధ్యాయులు రేణుక, చైతన్య ,వర్ష ,భవాని, మహేశ్వరి, నిఖిత ,నాగమ్మ ,నవీన్ కుమార్ రెడ్డి ,లక్ష్మణ్ ,సురేష్ లతోపాటు పాఠశాల సిబ్బంది, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## జిల్లాలో విద్యారంగ అభివృద్ధికి కృషి చేయాలి: ఎమ్మెల్యే బండ్ల



**గద్వాల, సెప్టెంబర్ 5( జనంసాక్షి):** విద్యాపరంగా వెనుకబడ్డ జోగులాంబ గద్వాల జిల్లాలో విద్యారంగ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి పిలుపునిచ్చారు. జాతీయ ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకొని శనివారం ఐడీఓసీ సమావేశ మందిరంలో నిర్వహించిన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ తో కలిసి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రపంచంలో అనేక రంగాల్లో వేగవంతమైన మార్పులు వస్తున్నాయని, ఉపాధ్యాయులు సాంకేతికతను వినియోగించి విద్యార్థులకు అత్యుత్తమ బోధన చేయాలని సూచించారు. జిల్లాలో మౌలిక వసతులు, టీచర్ల కొరత లేకుండా చర్యలు తీసుకుంటున్నామని, స్ఫూర్తి తరగతులతో వంద శాతం ఉత్తీర్ణత సాధించాలని, హెల్త్ కార్డులతో విద్యార్థుల ఆరోగ్యానికి ప్రాధాన్యత ఇస్తున్నామని తెలిపారు. అంతకుముందు జిల్లాస్థాయి ఉత్తమ గురువులను ఎమ్మెల్యే, కలెక్టర్ ఘనంగా సన్మానించారు. ఫిన్లాండ్ విద్యా వ్యవస్థ అధ్యయనానికి జిల్లా కలెక్టర్‌తో పాటు కొంతమంది ఉపాధ్యాయులు వెళ్లారని గుర్తు చేశారు.

## జడ్చర్ల ప్రధాన పోస్ట్ ఆఫీస్‌లో ఆధార్ కౌంటర్ ఏర్పాటు



**జడ్చర్ల, సెప్టెంబర్ 5 (జనంసాక్షి):** పట్టణంలోని ప్రధాన తపాలా కార్యాలయంలో ప్రజల సౌకర్యార్థం శనివారం ప్రత్యేక ఆధార్ కౌంటర్‌ను ఏర్పాటు చేశారు. ఈ కౌంటర్‌ను తపాలా శాఖ సహాయ పర్యవేక్షకులు లావుడ్య సైదా నాయక్ ప్రారంభించి మాట్లాడారు. జడ్చర్ల పట్టణంతో పాటు చుట్టుపక్కల గ్రామాల ప్రజలకు ఆధార్ సేవలను మరింత చేరువ చేసేందుకే ఈ ప్రత్యేక కౌంటర్ అందుబాటులోకి తెచ్చినట్లు వెల్లడించారు. ఈ కౌంటర్ ద్వారా చిన్న పిల్లలకు బాల ఆధార్ నమోదు, కొత్త ఆధార్ కార్డుల జారీ సేవలు లభిస్తాయి. వీటితో పాటు పేరు, పుట్టిన తేదీ, లింగం, చిరునామా, ఫోన్ నంబర్, ఈమెయిల్ ఐడీ, ఫొటో మరియు బయోమెట్రిక్ వివరాల్లో మార్పులు-చేర్పులు చేసుకునే వెసులుబాటు కల్పించినట్లు తెలిపారు. ఆధార్ కార్డులో మార్పులు, చేర్పులు చేయించుకోవడానికి వచ్చే ప్రజలు తప్పనిసరిగా తమ ఒరిజినల్ ధ్రువీకరణ పత్రాలను వెంట తీసుకురావాలని సూచించారు. స్థానిక ప్రజలందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## లోకపల్లిలో ఘనంగా శ్రీ కృష్ణ జన్మాష్టమి వేడుకలు



**నారాయణపేట, సెప్టెంబర్ 5(జనంసాక్షి):** నారాయణపేట జిల్లా కేంద్రానికి 4 కిలోమీటర్ల దూరములో గల తెలంగాణ, కర్ణాటక సరిహద్దులో వున్న ఎక్లాస్‌పూర్ గ్రామంలోని శ్రీ కృష్ణ మందిరంలో శ్రీ కృష్ణ జన్మాష్టమి వేడుకలు ఘనంగా జరిగాయి. శ్రీకృష్ణుడి జన్మస్థిమి సందర్భంగా శుక్రవార రాత్రి 11 గంటల కు స్వామి వారి డాలరోహ ణ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. శనివారం ఉదయం 8 గంటలకు కృష్ణ మందిర ములో కృష్ణునికి పంచా మృతా, అభిషేకం, అలంకరణ, మహామంగళ హారతి మహా నైవేద్యం సమర్పిచి భక్తితో పూజలు నిర్వహించారు .ఆత్మబోధ పీట ఆశ్రమభక్తులు గ్రామ పెద్దలు, యువకులు పాల్గొన్నారు. గ్రామ యాదవ సంఘము సభ్యులు స్వామి ,కేంద్ర ప్రభుత్వ అదనపు న్యాయవాది నందు నామాజీ దంపతులు,కుటుంబ సభ్యులు ప్రత్యేక పూజలు నిర్వహించి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.
సాయంత్రం 5 గంటలకు రాష్ట్రీయ స్వయంసేవక సంఘ కార్య కర్తలు శ్రీకృష్ణ భగవానుని చిత్ర పటాన్ని ట్రాక్టర్ పై పెట్టుకొని భజనలు నృత్యలు చేస్తు పురవిధుల గుండ ఊరేగింపు నిర్వహించా రు.అనంతరం పాల ఉట్టిని పోటాపోటీ పగుల గొట్టారు.

## కాంగ్రెస్ 1000 రోజుల పాలన వైఫల్యం -బీఆర్ఎస్ భారీ నిరసన ర్యాలీలు



**గద్వాల/అయిజ,సెప్టెంబర్ 5(జనంసాక్షి):** 1000 రోజుల కాంగ్రెస్ పాలన వైఫల్యాలను నిరసిస్తూ, విద్యార్థులు, యువతకు ఇచ్చిన హామీల అమలు కోసం జోగులాంబ గద్వాల జిల్లా వ్యాప్తంగా బీఆర్ఎస్ భారీ నిరసన ర్యాలీలు, ధర్నాలు నిర్వహించింది. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు గద్వాల జిల్లా కేంద్రంతో పాటు అలంపూర్, ఐజ పట్టణాల్లో కూడా ఈ నిరసన కార్యక్రమాలు జరిగాయి.గద్వాల్ లో పార్టీ ఇంచార్జి బాసు హనుమంతు నాయుడు ఆధ్వర్యంలో కృష్ణవేణి చౌక్ నుంచి వైఎస్సార్ చౌక్ వరకు విద్యార్థులతో కలిసి భారీ ర్యాలీ నిర్వహించారు. అలంపూర్, ఐజ పట్టణాల్లో సైతం బీఆర్ఎస్ నాయకులు, విద్యార్థి విభాగం ఆధ్వర్యంలో ర్యాలీలు, ధర్నాలు చేపట్టి ప్రభుత్వ తీరును ఎండగట్టారు.ఈ సందర్భంగా స్పోర్ట్స్ అథారిటీ మాజీ చైర్మన్ డా. ఆంజనేయ గౌడ్ మాట్లాడుతూ... కాంగ్రెస్ ప్రభుత్వం విద్యార్థులు, యువతకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందని విమర్శించారు.ఎన్నికల్లో ఓట్ల కోసం కాంగ్రెస్ బోగస్ డిక్లరేషన్ తెచ్చిందని, ఫీజు రీయింబర్స్‌మెంట్, జాబ్ క్యాలెండర్, పెండింగ్ స్కాలర్‌షిప్‌లు, యూత్ డిక్లరేషన్ హామీలను నెరవేర్చలేదని ఆరోపించారు.కార్యక్రమాల్లో మాజీ మున్సిపల్ చైర్మన్ బీఎస్ కేశవ్, బీఆర్ఎస్ నాయకులు, విద్యార్థులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## అభివృద్ధి దిశలో మహిళా సంఘాలు...ఆత్మకూర్ ఏపిఎం పారిజాతమ్మ

**ఆత్మకూర్, సెప్టెంబర్ 5(జనంసాక్షి):** అభివృద్ధి దిశలో మహిళా సంఘాలు మండలంలో కొనసాగుతున్నాయని ఆత్మకూరు ఏపిఎం పారిజాతమ్మ అన్నారు, ఇంటర్వ్యూ జనంసాక్షితో మాట్లాడారు.

**జనంసాక్షి:** మండలంలో మొత్తం ఎన్ని మహిళ సంఘాలు ఉన్నాయి?

**ఏపిఎం:** ఆత్మకూరు మండలంలో మొత్తం 408 మహిళ సంఘాలు ఉన్నాయి, ప్రతి ఊరికి ఒక వివో ఎల్ ఉన్నారు,

**జనంసాక్షి:** ఈ ఆర్థిక సంవత్సరానికి గాను మహిళా సంఘాలకు బ్యాంకుల ద్వారా ఎన్ని రుణాలు వచ్చారు,

**ఏపిఎం:** మండలంలో ఆర్థిక సంవత్సరంలో మహిళా సంఘాలకు ఐదున్నర కోట్ల రూపాయలు బ్యాంకుల ద్వారా ఇప్పించడం జరిగింది అని అన్నారు,

**జనంసాక్షి:** మహిళా సంఘం మహిళలకు వచ్చిన ఇందిరమ్మ ఇండ్లకు ఎన్ని రుణాలు ఇచ్చారు?

**ఏపిఎం:** మహిళా సంఘాల ద్వారా మండలంలో ఇందిరమ్మ ఇండ్లు వచ్చిన 30 మంది మహిళలకు బ్యాంకుల ద్వారా రుణాలు ఇప్పించడం జరిగింది,

**జనంసాక్షి:** ఉల్లాస్ వయోజన విద్య పథకంలో భాగంగా మహిళలకు ఎంత మందిని అక్షరాస్యులుగా చేర్చారు?

**ఏపిఎం:** మండలంలో ఉల్లాస్ విద్యా పథకంలో 900 మంది మహిళలకు పరీక్షలు రాయించడం జరిగిందని అన్నారు, గ్రామంలో వాలంటీర్లను పెట్టి చదువు నేర్పిస్తున్నామని అన్నారు,

**జనంసాక్షి:** మండలంలో 60 సంవత్సరాలు దాటిన మహిళలకు వయోవృద్ధుల సంఘాలు ఎన్ని చేశారు?

**ఏపిఎం:** మండలంలో వయవృద్ధుల మహిళా సంఘాలు కొన్ని గ్రామాల్లో ఏర్పాటు చేయడం జరిగింది, వారికి మహిళా సంఘాల ద్వారా చిరు రుణాలు ఇవ్వడం జరుగుతుందని అన్నారు

**జనంసాక్షి:** మండలంలో మహిళా సంఘాలకు ఆర్థిక సాధికరత తీసుకెళ్లడానికి మీ లక్ష్యం ఏమిటి?

**ఏపిఎం:** మండలంలో మహిళలకు అభివృద్ధి పథంలో తీసుకెళ్లడానికి బ్యాంకుల రుణాల ద్వారా తోడ్పాటు అందించి చిన్న చిన్న వ్యాపారాలు చేయడానికి సహకరించి ఆర్థిక సాధికారత తీసుకెళ్లడానికి ప్రయత్నాలు చేస్తున్నామని అన్నారు.

## బియ్యపు గింజలపై గోవింద నామస్మరణ.. రేపల్లెలో ఆధ్యాత్మిక శోభ





**గద్వాల్, సెప్టెంబర్ 5( జనంసాక్షి):** జోగులాంబ గద్వాల జిల్లా రేపల్లె గ్రామంలో కొలువైన శ్రీ సంతాన గోపాలస్వామి కల్యాణోత్సవాల్లో భక్తుల ఆధ్యాత్మిక కార్యక్రమం విశేషంగా నిలిచింది.ఐదు రోజుల పాటు అంగరంగ వైభవంగా జరిగే కల్యాణోత్సవాల్లో భాగంగా 10 వేల బియ్యపు గింజలపై 42 రోజుల పాటు "గోవిందా... గోపాల" నామస్మరణ రాశారు. ఆలయ అర్చకులు తల్లి శకుంతల లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించినట్లు ప్రధాన అర్చకులు వేణు స్వామి తెలిపారు.నామస్మరణ చేసిన అక్షితలను భాజా భజంత్రీలు, మంగళ వాయిద్యాల నడుమ గ్రామ ప్రజలు ఊరేగింపుగా ఆలయానికి తీసుకెళ్లారు. భక్తుల గోవింద నామస్మరణతో గ్రామంలో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది.శనివారం రాత్రి 11 గంటలకు స్వామివారి కల్యాణోత్సవం, ఆదివారం రథోత్సవం ఘనంగా నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు.ఈ ఊరేగింపులో జిల్లా అర్చక సంఘం అధ్యక్షులు ఆచార్య చక్రవర్తి చార్యులు, హరినాథ్ రెడ్డి దంపతులు, సర్పంచ్ రంగస్వామి, మాజీ సర్పంచ్ దామోదర్ రెడ్డి, భజన భక్తులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# 6 గ్యారంటీలు ఎక్కడ..? హామీలు ఏమయ్యాయి

### 1000 రోజుల కాంగ్రెస్ పాలనపై అయిజలో చైర్మన్ సీఎం సురేష్ ఆధ్వర్యంలో భారీ నిరసన





**అయిజ, సెప్టెంబర్ 5 (జనంసాక్షి):** అలంపూర్ నియోజకవర్గం అయిజ పట్టణ కేంద్రంలో కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను నిరసిస్తూ బి ఆర్ ఎస్ పార్టీ చేపట్టిన వారం రోజుల నిరసనలో భాగంగా ఐజ పట్టణ కేంద్రంలో మున్సిపల్ చైర్మన్ సీఎం సురేష్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా అలంపూర్ ఎమ్మెల్యే విజయుడు పాల్గొన్నారు.

**పెద్ద ఎత్తున పాల్గొన్న విద్యార్థులు -బిఆర్ఎస్ నాయకులు...**

**అలంపూర్ ఎమ్మెల్యే విజయుడు మాట్లాడుతూ...** విద్యార్థుల భవిష్యత్తుతో చెలగాటం వద్దు. పెండింగ్ ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్‌లను వెంటనే విడుదల చేయాలన్నారు.దగాకోర్ కాంగ్రెస్ పాలన మోసపూరిత 6 గ్యారంటీలు, 420 హామీలతో నిరుద్యోగ, విద్యార్థులను మోసం చేస్తున్నారని, రేవంత్ రెడ్డి కేసులు పెట్టి నిరుద్యోగులను బెదిరిస్తున్నారని, హామీలను నెరవేర్చాలని అందుకోసం యువత, విద్యార్థుల పక్షాన పోరాడతామని తెలిపారు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. విద్యార్థులకు రావాల్సిన ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్ బకాయిలను తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

**మున్సిపల్ చైర్మన్ సీఎం సురేష్ మాట్లాడుతూ...** ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ నిరుద్యోగులకు ఇచ్చిన హామీలు అమలు చెయ్యక, విద్యార్థులకు ఫీజు రీయింబర్స్‌మెంట్ ఇవ్వకుండా చదుకుదూరం చేస్తున్నారని, నిరుద్యోగులకు ఉద్యోగ నోటిఫికేషన్స్ లేవు కానీ మంత్రులకు గాలిమోటర్లకు డబ్బులు వస్తాయి, మంత్రుల విలాసాలకు డబ్బులు వస్తాయి కానీ పీజు బకాలు చెల్లించట్లేదని, కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని విమర్శించారు. ప్రజలు, విద్యార్థుల సమస్యలపై బీఆర్ఎస్ పార్టీ నిరంతరం పోరాటం చేస్తుందని ఈ సందర్భంగా ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## సన్న వడ్లకు బోనస్.. రైతుల పేర్ల నమోదు ప్రక్రియ ప్రారంభం

- ఎంపిక చేసిన ఏడు రకాలకే రూ.500 బోనస్
- సెప్టెంబరు 10వరకు ఆన్‌లైన్‌లో నమోదు



**గుండుమాల్, సెప్టెంబరు 3 (జనంసాక్షి):** సన్న రకం వరి సాగు చేసిన రైతులకు ప్రభుత్వం ప్రకటించిన బోనస్ అందించేందుకు రైతుల నుంచి ధ్రువీకరణ పత్రాల (ఫార్మర్ డిక్లరేషన్ ఫారం) స్వీకరణ ప్రక్రియ ప్రారంభమైంది. శనివారం గుండుమాల్ మండలం బోగారం గ్రామ రైతు వేదికలో సన్న వరి సాగు చేసిన రైతుల నుంచి రైతు ధ్రువీకరణ పత్రాలను అధికారులు స్వీకరించారు. ప్రభుత్వం గుర్తించిన ఏడు సన్న రకాల వరికే బోనస్ వర్తిస్తుందని అధికారులు తెలిపారు. వాటిలో తెలంగాణ సోనా (ఆర్ఎన్ఆర్ 15048), సాంబ మసూరి (బీపీటీ 5204), కేఎన్ఎం 1638, హెచ్ఎంటీ సోనా, జై శ్రీరామ్, డబ్ల్యూజీఎల్ 44, కేఎన్ఎం 7715 రకాలు ఉన్నాయని పేర్కొన్నారు. గుర్తింపు పొందిన డీలర్ల వద్ద నుంచి విత్తనాలు కొనుగోలు చేసిన రైతులు పట్టాదారు పాసుపుస్తకం, ఆధార్ కార్డు, విత్తన కొనుగోలు రశీదు/బిల్లుతో సంబంధిత విత్తన డీలర్‌ను సంప్రదించి ఆన్‌లైన్‌లో నమోదు చేసుకోవాలని సూచించారు. అయితే రైతులు డీలర్ల వద్ద కాకుండా సొంత విత్తనాలు ఉపయోగించినా, ఇతర రైతుల నుంచి విత్తనాలు తీసుకున్నా, అనుమతించబడిన ఇతర వనరుల నుంచి పొందినా ఆందోళన చెందాల్సిన అవసరం లేదని అధికారులు తెలిపారు. అలాంటి రైతులు తమ సంబంధిత ఏఈఓను కలిసి రైతు ధ్రువీకరణ పత్రం (ఫార్మర్ డిక్లరేషన్) సమర్పించి పేర్లు నమోదు చేసుకోవచ్చని వెల్లడించారు. ఆన్‌లైన్‌లో నమోదు చేసుకున్న రైతులకు మాత్రమే ప్రభుత్వం రూ.500 బోనస్ అందించనుంది. రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అధికారులు కోరారు. ఆన్‌లైన్ నమోదుకు సెప్టెంబరు 10 చివరి తేదీ అని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ కే తిరుపతి, గ్రామ సర్వే వాలంటీర్ జె హరికృష్ణ మరియు గ్రామ రైతులు పాల్గొన్నారు.

## తిరుమలయ్యగుట్టపై పటిష్ట పోలీసు బందోబస్తు...

### వృద్ధ భక్తురాలిని సురక్షితంగా కిందికి తీసుకొచ్చిన హెడ్ కానిస్టేబుల్ శ్రీనివాసులు



**వనపర్తి బ్యూరో, సెప్టెంబర్ 5 (జనంసాక్షి):** శ్రావణమాసం చివరి శనివారం సందర్భంగా శ్రీ తిరుమల వెంకటేశ్వర స్వామివారిని దర్శించుకునేందుకు తిరుమలయ్యగుట్టకు వేలాది మంది భక్తులు తరలివచ్చారు. భక్తుల భారీ రద్దీని దృష్టిలో ఉంచుకుని జిల్లా ఎస్పీ సునిత రెడ్డి, ఐపీఎస్., ఆదేశాల మేరకు వనపర్తి రూరల్ ఎస్సై హృషికేష్ ఆధ్వర్యంలో పోలీసులు పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేశారు.ఆలయ పరిసరాలు, మెట్ల మార్గాలు, క్యూ లైన్లు, భక్తుల రాకపోకలు, వాహనాల రద్దీ, పార్కింగ్ ప్రాంతాల్లో ప్రత్యేక భద్రతా చర్యలు చేపట్టారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా, అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా పోలీసులు అప్రమత్తంగా విధులు నిర్వహించారు.భక్తుల రద్దీని క్రమబద్ధీకరించేందుకు రూరల్ ఎస్సై హృషికేష్ స్వయంగా బందోబస్తు ప్రాంతాల్లో పెట్రోలింగ్ నిర్వహిస్తూ పరిస్థితిని ఎప్పటికప్పుడు పర్యవేక్షించారు. క్యూ లైన్ల నిర్వహణ, వాహనాల కదలికలు, పార్కింగ్ తదితర అంశాలను పరిశీలించారు. వృద్ధులు, మహిళలు, చిన్నారుల విషయంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సిబ్బందికి సూచించారు.

**వృద్ధ భక్తురాలికి అండగా హెడ్ కానిస్టేబుల్...**



బందోబస్తులో భాగంగా విధులు నిర్వహిస్తున్న పానగల్ హెడ్ కానిస్టేబుల్ శ్రీనివాసులు మెట్లు దిగేందుకు ఇబ్బంది పడుతున్న ఓ వృద్ధ భక్తురాలిని గమనించారు. వెంటనే స్పందించి ఆమెకు సహాయం అందించడంతో పాటు, సురక్షితంగా మెట్ల మార్గం ద్వారా కిందికి తీసుకొచ్చారు. ఆయన చూపిన మానవీయ స్పందనకు అక్కడున్న భక్తులు అభినందనలు తెలిపారు.భక్తుల భద్రతతో పాటు అవసరమైన వారికి సహాయం అందించడం కూడా పోలీసుల బాధ్యతేనని శ్రీనివాసులు తన సేవ ద్వారా చాటిచెప్పారు.వేలాది మంది భక్తులు తరలివచ్చిన నేపథ్యంలో ముందస్తు భద్రతా చర్యలు, ప్రత్యేక బందోబస్తు, నిరంతర పెట్రోలింగ్, ట్రాఫిక్ నియంత్రణ చేపట్టడంతో పాటు భక్తులకు అవసరమైన సహాయ సహకారాలు అందించారు. పోలీసుల సమర్థవంతమైన పర్యవేక్షణతో శ్రావణమాసం చివరి శనివారం తిరుమలయ్యగుట్టపై భక్తుల దర్శన కార్యక్రమం ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు, అపశ్రుతులు చోటుచేసుకోకుండా ప్రశాంతంగా ముగిసిందని ఎస్సై హృషికేష్ తెలిపారు.

# రైతుల కరెంటు కట్ చేసిన రేవంత్.. అధికారాన్ని కట్ చేసేందుకు రైతులు సిద్ధం

- **సుమారు 200 ట్రాక్టర్లతో భారీ ర్యాలీ.. సబ్‌స్టేషన్ ఎదుట ధర్నా**

**నాగర్‌కర్నూల్ జిల్లా బ్యూరో, సెప్టెంబర్ 5 (జనంసాక్షి):** రైతులకు విద్యుత్, సాగునీరు, ఎరువులు అందించడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని ఆరోపిస్తూ బీఆర్ఎస్ ఆధ్వర్యంలో నాగర్‌కర్నూల్‌లో భారీ నిరసన నిర్వహించారు. మాజీ ఎమ్మెల్యే మర్రి జనార్దన్‌రెడ్డి ఆధ్వర్యంలో వెలమ ఫంక్షన్‌హాల్ నుంచి హౌసింగ్ బోర్డు కాలనీలోని విద్యుత్ సబ్‌స్టేషన్ వరకు సుమారు 200 ట్రాక్టర్లతో ర్యాలీ చేపట్టారు. అనంతరం సబ్‌స్టేషన్ ఎదుట ధర్నా నిర్వహించి రైతులకు నాణ్యమైన, నిరంతర విద్యుత్, సాగునీరు, ఎరువులు అందించాలని డిమాండ్ చేశారు.

**కార్యక్రమంలో మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి మాట్లాడుతూ...** కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆరోపించారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో 24 గంటల ఉచిత విద్యుత్, రైతుబంధు, రైతుబీమా, సకాలంలో విత్తనాలు, ఎరువులు, ధాన్యం కొనుగోళ్లకు మద్దతు ధర వంటి కార్యక్రమాలు అమలు చేశామని పేర్కొన్నారు. ప్రస్తుతం రైతులకు అవసరమైన సమయంలో విద్యుత్,



సాగునీరు, ఎరువులు అందడం లేదని విమర్శించారు. కృష్ణా, గోదావరి నదుల్లో నీరు అందుబాటులో ఉన్నప్పటికీ సాగునీటిని ఎత్తిపోసేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకోవడం లేదని నిరంజన్‌రెడ్డి ఆరోపించారు. కృష్ణానదికి వరదలు వస్తున్న సమయంలో కల్వకుర్తి ఎత్తిపోతల పథకం మోటార్లు ప్రారంభించి నీటిని వినియోగించుకోవాలని కోరినా ప్రభుత్వం పట్టించుకోలేదన్నారు. తెలంగాణ ప్రయోజనాలను కాపాడేందుకు ప్రభుత్వం గట్టిగా వ్యవహరించాలని డిమాండ్ చేశారు.

యూరియా కొరతపైనా ఆయన మండిపడ్డారు. ఎరువులు అందుబాటులో లేకపోయినా యాప్‌లో నమోదు చేసుకోవాలని చెప్పడం రైతులను ఇబ్బంది పెట్టడమేనన్నారు. రూ.250 విలువైన యూరియా కోసం రైతులు ఇతర



ప్రాంతాలకు వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడిందని విమర్శించారు. బస్టాండ్ కూడలిలో ఉట్టికి యూరియా బస్తాలు కట్టి వాటిని అందుకునేందుకు రైతులు పడుతున్న ఇబ్బందులను ప్రదర్శిస్తూ వినూత్న నిరసన చేపట్టారు.

**మాజీ ఎమ్మెల్యే మర్రి జనార్దన్‌రెడ్డి మాట్లాడుతూ...** ఆరు గ్యారంటీలు, 420 హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం వాటిని సక్రమంగా అమలు చేయలేదని ఆరోపించారు. ఒక్క పిలుపుతో సుమారు 200 ట్రాక్టర్లతో రైతులు తరలిరావడం ప్రభుత్వంపై ఉన్న ఆగ్రహానికి నిదర్శనమన్నారు. రైతుల విద్యుత్, నీరు, ఎరువుల సమస్యలు పరిష్కరించకపోతే బీఆర్ఎస్ ఆధ్వర్యంలో ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. అనంతరం విద్యుత్ శాఖ ఎస్ఈకి వినతిపత్రం అందజేసి





వ్యవసాయానికి అవసరమైన సమయంలో నాణ్యమైన విద్యుత్ సరఫరా చేయాలని కోరారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, రైతు నాయకులు, వివిధ మండలాల రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# పేదల సంక్షేమమే ప్రజా ప్రభుత్వ లక్ష్యం...

- **స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీలో ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి**

**ఉర్కొండ, సెప్టెంబర్ 05 (జనంసాక్షి);** ప్రతి పేద కుటుంబానికి రాష్ట్ర ప్రభుత్వం పేద ప్రజల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని అందిస్తున్న స్మార్ట్ రేషన్ కార్డులను ఊర్కొండ మండలంలోని అన్ని గ్రామాల్లో జడ్చర్ల శాసనసభ్యులు జనంపల్లి అనిరుద్ రెడ్డి  లబ్ధిదారులకు పంపిణీ చేశారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి  మాట్లాడుతూ, "అర్హత ఉన్న ప్రతి పేద కుటుంబానికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు చేరేలా చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం. పేదలకు ఆహార భద్రత కల్పించడంతో పాటు, ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ పారదర్శకంగా అందేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోంది. స్మార్ట్ రేషన్ కార్డులు పేద కుటుంబాలకు మరింత సులభంగా, సమర్థవంతంగా ప్రభుత్వ సేవలు అందించేందుకు ఉపయోగపడతాయి" అని అన్నారు. ప్రభుత్వం పేద ప్రజల సంక్షేమం కోసం అనేక పథకాలు అమలు చేస్తోందని, అర్హులైన ప్రతి ఒక్కరికీ రేషన్ కార్డులు అందజేయడమే లక్ష్యమని అన్నారు. కొత్త స్మార్ట్ కార్డులతో లబ్ధిదారులకు



మరింత పారదర్శకంగా సేవలు అందుతాయని తెలిపారు. మండలంలోని గుండ్ల గుంటపల్లి గ్రామంలో 10 లక్షల వ్యయంతో నిర్మించిన మహిళా సమైక్య భవనాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మండల తాహసిల్దార్ యూసుఫ్ అలీ, ఎంపీడీవో సత్యపాల్ రెడ్డి, మండలంలోని అన్ని గ్రామాల సర్పంచులు, ఉపసర్పంచ్ లు, మాజీ ప్రజాప్రతినిధులు , అన్ని శాఖల అధికారులు లబ్ధిదారులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## మహిళా శక్తి సంఘాల ఆధ్వర్యంలో సోలార్ యూనిట్లకు భూమిపూజ

- **భూమిపూజ చేసిన మంత్రులు సీతక్క, జూపల్లి కృష్ణారావు, ఎంపీ, కలెక్టర్**

**నాగర్‌కర్నూల్ జిల్లా బ్యూరో, సెప్టెంబర్ 5(జనంసాక్షి):** కొల్లాపూర్ మండల పరిధిలోని అంకిరావుపల్లి, సింగోటం గ్రామాల పరిధిలో ఇందిరా మహిళా శక్తి సంఘాల ఆధ్వర్యంలో ఏర్పాటు చేయనున్న రెండు,800 కిలోవాట్ల (11 కేవీ) సోలార్ యూనిట్ల నిర్మాణ పనులకు రాష్ట్ర మంత్రులు దనసరి సీతక్క, జూపల్లి కృష్ణారావు, నాగర్ కర్నూల్ పార్లమెంట్ సభ్యులు డాక్టర్ మల్లు రవి, జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటీల్ లతో కలిసి భూమిపూజ చేసి శంకుస్థాపన చేశారు.మహిళా సంఘాల ఆధ్వర్యంలో చేపడుతున్న ఈ సోలార్ యూనిట్ల ద్వారా మహిళా సంఘాలకు ఆర్థికంగా మరింత బలోపేతం కల్పించడంతో పాటు, స్వయం ఉపాధి మరియు ఆదాయ మార్గాలను పెంపొందించేలా ,గ్రామీణ ప్రాంతాల్లో మహిళల ఆర్థిక సాధికారతకు ఇటువంటి కార్యక్రమాలు దోహదపడతాయని మంత్రులు తెలిపారు. అంతకు ముందు అంకిరావుపల్లి గ్రామంలో రూ.17.78 కోట్ల అంచనా వ్యయంతో చేపట్టనున్న హ్యామ్ రోడ్ల నిర్మాణ పనులకు రాష్ట్ర మంత్రులు, ఎంపీ, జిల్లా కలెక్టర్ శంకుస్థాపన చేశారు.



## 108 సిబ్బంది సమయస్ఫూర్తి - అంబులెన్స్ లోనే గర్భిణికి సుఖప్రసవం

**రేవల్లి, సెప్టెంబర్ 05 (జనంసాక్షి):** 108 సిబ్బంది సమయస్ఫూర్తితో వ్యవహరించి కదులుతున్న అంబులెన్స్ లోనే గర్భిణికి సుఖప్రసవం చేశారు. ఏదుల మండలంలోని  గుండావాల్యా నాయక్ తండాకు చెందిన జయలక్ష్మి (25), భర్త తుకారం కు శుక్రవారం 05/09/2026 మధ్యాహ్నం 3:25  నిమిషాలకు  పురిటి నొప్పులు వచ్చాయి. కుటుంబ సభ్యులు వెంటనే రేవల్లి 108 అంబులెన్స్ కు ఫోన్ చేశారు. ఆస్పత్రికి తరలిస్తుండగా మార్గమధ్యలో నొప్పులు ఎక్కువయ్యాయి. దీంతో అంబులెన్స్ లో ఉన్న ఈఎంటి వీరేష్, ఆశా వర్కర్ అప్రమత్తమై వాహనంలోనే ప్రసవం చేశారు. జయలక్ష్మి పండంటి మగబిడ్డకు జన్మనిచ్చింది. తల్లీబిడ్డ ఇద్దరూ క్షేమంగా ఉన్నారు.




అనంతరం తల్లీబిడ్డను ఎంసీహెచ్ హాస్పిటల్‌లో అడ్మిట్ చేశారు. సకాలంలో స్పందించి సుఖప్రసవం చేసిన పైలట్ కిరణ్ చారి, ఈఎంటి వీరేష్ లను కుటుంబీకులు, హాస్పిటల్ సిబ్బంది అభినందించారు.

## వరల్డ్ తైక్వాండో దినోత్సవం సందర్భంగా క్లాస్మేట్ క్లబ్ ఆధ్వర్యంలో మెడల్స్ అందజేత

- **తైక్వాండో రాష్ట్రస్థాయిలో ప్రతిభ కనబరిచిన నాగర్‌కర్నూల్ విద్యార్థులు**

**నాగర్‌కర్నూల్, సెప్టెంబర్ 5 (జనంసాక్షి):** నాగర్ కర్నూల్ జిల్లా తైక్వాండో విద్యార్థులు రాష్ట్రస్థాయిలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు క్లాస్మేట్ క్లబ్ ఆధ్వర్యంలో వరల్డ్ తైక్వాండో దినోత్సవం సందర్భంగా విద్యార్థులకు డాక్టర్ రమేష్ చంద్ర చేతుల మీదుగా విద్యార్థులకు మెడల్స్ అందజేయడం జరిగింది. డాక్టర్ రమేష్ చంద్ర మాట్లాడుతూ,



విద్యార్థులకు వరల్డ్ తైక్వాండో దినోత్సవ శుభాకాంక్షలు తెలుపుతూ విద్యార్థులు ప్రతి రోజు తైక్వాండో సాధన చేస్తూ జిల్లా స్థాయిలో రాష్ట్రస్థాయిలో జాతీయ స్థాయిలో మంచి ప్రతిభ కనబరిచి జిల్లాకు మంచి విజయాలు తీసుకురావాలి తైక్వాండో నేర్చుకుంటే విద్యార్థులకు ఎంతగానో ఉపయోగపడుతుంది తనకు తాను రక్షించుకోవడానికి సెల్ఫ్ డిఫెన్స్ నేర్చుకోవచ్చు విద్యార్థులు శక్తివంతంగా, ఆరోగ్యంగా, చదువులో, ఏకాగ్రతలో, విద్యార్థులు మంచిగా ఉంటారని అన్నారు. ఈ కార్యక్రమంలో నాగర్ కర్నూల్ జిల్లా తైక్వాండో జర్నల్ సెక్రటరీ మాస్టర్ రవి కుమార్, క్లాస్ మెంట్ క్లబ్ వ్యవస్థాపకులు రాఘవేంద్ర, టీచర్ కురుమయ్య, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవ వేడుకలు

**మక్తల్, సెప్టెంబర్ 05 (జనంసాక్షి):** మక్తల్ పట్టణంలోని ఎస్వీకేఆర్ అక్షయ రెడ్డి పాఠశాలలో శనివారం ఉపాధ్యాయ దినోత్సవం పురస్కరించుకొని స్వయం పరిపాలన దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులే




ఉపాధ్యాయులు గా మారి తోటి విద్యార్థులకు బోధన అందించారు. ఈ సందర్భంగా ఉత్తమ ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. అనంతరం ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా పాఠశాల లోని ఉపాధ్యాయులు, ఇతర సిబ్బంది ని శాలువా కప్పి సత్కరించి జ్ఞాపిక అందజేశారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ శిరీష, కరస్పాండెంట్ రమేష్ శెట్టి, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## చదువే గురువులకు నిజమైన కానుక

**శ్రీరంగాపూర్, సెప్టెంబర్ 5 (జనంసాక్షి):** శ్రీరంగాపూర్‌లోని పాఠశాలలో ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు విద్యార్థులు, ఉపాధ్యాయుల మధ్య కోలాహలంగా జరిగాయి. పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఈ. జ్యోతి అధ్యక్షత వహించారు. అనంతరం విద్యార్థులు ఉత్తమ ఉపాధ్యాయుడు మేఘారెడ్డికి ఉపాధ్యాయులందరినీ పూలమాలలు, శాలువాలతో ఘనంగా సత్కరించారు.



జిల్లా స్థాయిలో ఉత్తమ ఉపాధ్యాయుడుగా ఎంపికైన పాఠశాల ఉపాధ్యాయురాలు మేఘా రెడ్డి గారిని విద్యార్థులు, ఉపాధ్యాయులు ఘనంగా సన్మానించి వారి సేవలను కొనియాడారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ వెయ్యి రోజుల విఫల పాలనకు నిరసనగా విద్యార్థుల భారీ ర్యాలీ

- **ఫీజు రీయింబర్స్‌మెంట్ రూ.10 వేల కోట్లు బకాయి - జీవో 97 రద్దు చేయాలి**
- **కాంగ్రెస్ వెయ్యి రోజుల విఫల పాలనపై విద్యార్థుల భారీ నిరసన ర్యాలీ**
- **మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్**

**మహబూబ్‌నగర్, ప్రతినిది సెప్టెంబర్ 05 (జనంసాక్షి):** కాంగ్రెస్ ప్రభుత్వ వెయ్యి రోజుల విఫల పాలనకు నిరసనగా నిర్వహించిన విద్యార్థుల భారీ ర్యాలీలో మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 14 లక్షల మంది విద్యార్థులకు ప్రభుత్వం రూ.10 వేల కోట్ల ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయి ఉందని, ప్రభుత్వం ఇవ్వకపోవడంతో ఫీజు కట్టి సర్టిఫికెట్లు తీసుకెళ్లాలని కాలేజీ యాజమాన్యాలు ఒత్తిడి చేస్తున్నాయని అన్నారు. పాలిటెక్నిక్ విద్యార్థులను రోడ్డుపై పడేసి ఇంజనీరింగ్ విద్యకు దూరం చేసే కుట్ర చేస్తున్నారని, వెంటనే జీవో 97ను రద్దు చేయాలని డిమాండ్ చేశారు.

గురుకుల పాఠశాలలు, వసతి గృహాల్లో కలుషిత ఆహారం తిని విద్యార్థులు అనారోగ్యం బారిన పడుతున్నారని, రెండు లక్షల ఉద్యోగాలు ఇస్తామని మాట తప్పారని, నిరుద్యోగులు జాబ్ క్యాలెండర్ కోసం ఎదురు చూస్తున్నారని అన్నారు. బీఆర్ఎస్ హయాంలో నిర్వహించిన నియామక ప్రక్రియలో చివర నియామక పత్రాలు ఇచ్చి తాము ఉద్యోగాలు ఇచ్చామని కాంగ్రెస్ చెప్పుకుంటోందని, కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్ని నోటిఫికేషన్లు ఇచ్చిందో చెప్పాలని ప్రశ్నించారు. విద్యార్థినులకు స్కూటీ ఇస్తామని ఇవ్వలేదని, కల్యాణ లక్ష్మి, తులం బంగారం అమలు చేయడం లేదని, అమలుకు సాధ్యం కాని హామీలతో



అన్ని వర్గాలను మోసం చేశారని విమర్శించారు.

వెయ్యి పడకల ఆసుపత్రి భవనం పూర్తి చేసినా వసతులు కల్పించి ప్రారంభించకుండా ఉంచారని, సకాలంలో వైద్యం అందక పేదలు చనిపోతున్నారని అన్నారు. హామీలు అమలు చేసే వరకు పోరాటం కొనసాగుతుందన్నారు. అమర్ రాజా కంపెనీ తీసుకువచ్చి స్థానిక యువతకు ఉపాధి కల్పించామని, విద్యార్థుల కోసం పెద్ద సంఖ్యలో గురుకుల విద్యాలయాలు, వసతి గృహాలు తీసుకువచ్చామని గుర్తు చేశారు. కరెంటు సరిగ్గా ఇవ్వక పంటలు ఎండి పోతున్నాయని, యూరియా ఇవ్వడంలో ప్రభుత్వం విఫలమైందని, ప్రజా సమస్యల పరిష్కారం కోసం రాజీలేని పోరాటం చేస్తామని అన్నారు.

కార్యక్రమంలో పార్టీ పట్టణ అధ్యక్షుడు శివరాజ్, ముడా మాజీ చైర్మన్ గంజి వెంకన్న, మున్సిపల్ మాజీ చైర్మన్ నర్సింహులు, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ఆంజనేయులు, సీనియర్ నాయకులు గిరిధర్ రెడ్డి, కట్ట రవికిషన్, కిషోర్ కుమార్, నవకాంత్, శ్రీనివాస్ రెడ్డి, శ్రీశైలం, అనంత రెడ్డి, విద్యార్థి నాయకులు





శివకుమార్, సుదీప్ రెడ్డి, నవీన్ రాజు, గణేష్, సత్యపాల్, మనీష్, అఖిల్, ప్రమోద్, రాకేష్, నీరాజ్, సాయి తదితరులు పాల్గొన్నారు.

# సిద్దిపేట నా కుటుంబం.. మీరంతా నా పిల్లలే

- **మీరు బాగుండాలనే నా తాపత్రయం.. తల్లిదండ్రుల ఆశలు నెరవేర్చాలి**
- **మళ్లీ నా టైమ్ వస్తుంది.. సిద్దిపేటను రెట్టింపు అభివృద్ధి చేస్తా: హరీశ్‌రావు**



**సిద్దిపేట బ్యూరో, సెప్టెంబర్ 5 (జనంసాక్షి):** సిద్దిపేట తన కుటుంబమని, ప్రజలంతా తన పిల్లలతో సమానమని ఎమ్మెల్యే, మాజీ మంత్రి హరీశ్‌రావు అన్నారు. శనివారం స్థానిక విపంచి ఆడిటోరియంలో ప్రభుత్వ జూనియర్ బాలుర కళాశాల ఫ్రెషర్స్ డే కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. విద్యార్థులు ఉన్నత స్థాయికి చేరుకోవాలనే తల్లిదండ్రుల ఆశలను నెరవేర్చాల్సిన బాధ్యత వారిపైనే ఉందన్నారు. సమయాన్ని వృథా చేయకుండా కష్టపడి చదవాలని, సెల్‌ఫోన్‌కు బానిస కావొద్దని సూచించారు. పుస్తక పఠనం జ్ఞానాన్ని పెంచుతుందని, మొబైల్‌ను మన ఆధీనంలో ఉంచుకోవాలే తప్ప దానికి బానిస కాకూడదన్నారు. ఐదేళ్లు కష్టపడి చదివితే జీవితాంతం మంచి భవిష్యత్తు ఉంటుందని, గడిచిన సమయం తిరిగి రాదని గుర్తుచేశారు.

తన ఎమ్మెల్యే పదవీకాలంలో విద్య, వైద్యానికి ప్రాధాన్యత ఇచ్చానని హరీశ్‌రావు తెలిపారు. సిద్దిపేటలో అన్ని విద్యా కోర్సులు అందుబాటులో ఉండాలనే లక్ష్యంతో కృషి చేశానన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్‌ను కోరడంతో మెడికల్ కళాశాల మంజూరైందని గుర్తుచేశారు. న్యాయ, వెటర్నరీ కళాశాలల కోసం కూడా ప్రయత్నించానన్నారు.

వెటర్నరీ కళాశాల పనులను కాంగ్రెస్ ప్రభుత్వం నిలిపివేసిందని ఆరోపించారు. ప్రస్తుతం రేవంత్‌రెడ్డి టైమ్ నడుస్తోందని, మళ్లీ తన సమయం వస్తుందని, అప్పుడు సిద్దిపేటను రెట్టింపు అభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చారు. పేద విద్యార్థులు మెడిసిన్ చదివేందుకు పూర్తి సహాయం చేస్తానని, సీటు సాధించడం విద్యార్థుల వంతైతే ఫీజు బాధ్యత తనదేనని భరోసా ఇచ్చారు.

# బీఆర్ఎస్ అంటేనే తప్పుడు ప్రచారం




రాష్ట్రవ్యాప్తంగా 15 లక్షల రేషన్ కార్డులు, నాలుగు లక్షల ఇందిరమ్మ ఇళ్లు అందించామని తెలిపారు. వనపర్తి నియోజకవర్గంలో ఆర్‌డబ్ల్యూఎస్, పంచాయతీరాజ్, మహిళా శిశు సంక్షేమ శాఖల ఆధ్వర్యంలో సుమారు రూ.300 కోట్ల అభివృద్ధి పనులకు బాటలు వేశామని వెల్లడించారు. హామ్ ప్రాజెక్టు కింద రూ.70 కోట్లతో పంచాయతీరాజ్ రహదారుల అభివృద్ధికి శంకుస్థాపన చేయడం సంతోషంగా ఉందన్నారు.

ప్రజల ఆశీస్సులతో ప్రభుత్వం వెయ్యి రోజుల పాలన పూర్తి చేసుకుందని, రానున్న రోజుల్లో మరింత వేగంగా అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు చేపడతామని సీతక్క స్పష్టం చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్లు, కౌన్సిలర్లు, సర్పంచులు, యువజన కాంగ్రెస్, ఎన్ఎస్‌యూఐ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఏక కాలంలో రైతు రుణమాఫీ చేసిన ప్రభుత్వం.. కాంగ్రెస్ ప్రభుత్వం

- **రైతు సంక్షేమం కోసం మంత్రి వాకిటి శ్రీహరి అహర్నిశలు కృషి**

**మక్తల్, సెప్టెంబర్ 05 (జనంసాక్షి):**
రైతు రుణమాఫీ ని ఏక కాలంలో పూర్తి చేసి, చరిత్ర సృష్టించిన ఏకైక ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వమని కాంగ్రెస్ నాయకులు తెలిపారు. శనివారం మత్తు వదలండి నిజం తెలుసుకోండి కార్యక్రమంలో భాగంగా కాంగ్రెస్ టౌన్ పార్టీ ఆధ్వర్యంలో నారాయణపేట రోడ్డు వద్ద ఎస్బీఐ బ్యాంకు వద్ద రైతులతో ముఖాముఖి కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ గతంలో వై ఎస్ రాజశేఖర రెడ్డి రైతు సంక్షేమం కోసం జల యజ్ఞం పేరిట ప్రాజెక్టులు నిర్మించారని, వ్యవసాయం ను పండగలా చేశారని అన్నారు. నేడు సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలో మంత్రి వాకిటి శ్రీహరి ఆధ్వర్యంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు ఏక కాలంలో రైతులకు రుణ మాఫీ చేశారని అన్నారు. మక్తల్ నియోజకవర్గం లో రుణ మాఫీ కింద 33వేల మంది రైతులకు 363 కోట్లు రుణమాఫీ చేశామని చెప్పారు.రైతు భరోసా కింద దాదాపు 92 వేల మంది రైతులకు 153 కోట్ల రూపాయల ను అకౌంట్లో జమ చేశామని తెలిపారు. బీఆర్ఎస్



ప్రభుత్వం గతంలో రుణ మాఫీ హామీ ఇచ్చి...విడతల వారీగా జమ చేసినా ఆ నిధులు వడ్డీలకే సరిపోలేదని అన్నారు. బీఆర్ఎస్ నాయకులు మత్తు వదులుకుని నిజం తెలుసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ టౌన్ కౌన్సిలర్లు ఖ. మహేష్, కలాల్ శ్రీవిద్య నీల గౌడ్ ,కట్ట సురేష్ కుమార్ గుప్తా, టౌన్ కాంగ్రెస్ అధ్యక్షుడు అల్కారి రవికుమార్, సాయి ఫైనాన్స్ శీను, రంజాన్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు వాకిటి భాస్కర్, బ్యాగరి సురేష్, NSUI నాయకులు మహమ్మద్ నవీద్ పాషా, నాదర్, ఖలీల్, మహమ్మద్ రఫ్, ఫిరోజ్, హాజీ, మొగులప్ప, నాయకులు తదితరులు పాల్గొన్నారు

# మండల విద్యా వనరుల కేంద్రంలో ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు





**తెలకపల్లి, సెప్టెంబర్ 5 (జనంసాక్షి):** మండల కేంద్రంలో, పరిధిలోని గ్రామాల ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలలు మరియు మండల విద్యా వనరుల కేంద్రంలో శుక్రవారం ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంఈఓ శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ఉపాధ్యాయ వృత్తి ఎంతో గొప్పదని, సర్వేపల్లి రాధాకృష్ణన్ చూపిన మార్గంలో నడుస్తూ విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దాలని సూచించారు. కారువంగా కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు శ్రీశైలం మాట్లాడుతూ సాందీపుడు, సర్వేపల్లి రాధాకృష్ణన్, సావిత్రిబాయి పూలే వంటి మహనీయుల ఆశయాలను ఆదర్శంగా తీసుకుని పేద విద్యార్థుల విద్యాభివృద్ధికి కృషి చేయాలని కోరారు. అనంతరం ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికైన సీ. విశ్వేశ్వరరెడ్డి, సుజీవన్ రెడ్డి, శ్రీనివాస్, మరియమ్మ, రఘుమయ్య, రమేష్, అర్చనలను ఘనంగా




సన్మానించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు శోభన్ బాబు, శ్రీశైలం, నరహరి, వెంకటయ్య, సంఘం అధ్యక్షులు చంద్రశేఖర్, విశ్వేశ్వర్ రెడ్డి, మల్లేష్, సునీల్ కుమార్‌తో పాటు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలి - జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా

- సెకండ్ హెడ్డైన్: వినాయక మండపాల్లో సైబర్ అవగాహన పోస్టర్లు - ప్రతి మండపంలో ఏర్పాటు చేయాలి
- సైబర్ మోసానికి గురైతే వెంటనే 1930కి కాల్ చేయండి - ఎస్పీ డి.జానకి
- సైబర్ నేరాలపై అప్రమత్తత అవసరం - కలెక్టర్, ఎస్పీ







**మహబూబ్‌నగర్, బ్యూరో సెప్టెంబర్ 05 (జనంసాక్షి):** సైబర్ నేరాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా అన్నారు. శనివారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో వినాయక చవితి ఉత్సవాల నిర్వహణపై జిల్లా స్థాయి శాంతి కమిటీ సమావేశం జిల్లా ఎస్పీ డి. జానకితో కలిసి నిర్వహించారు. ఈ సందర్భంగా తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో ఆధ్వర్యంలో రూపొందించిన సైబర్ అవగాహన ప్రత్యేక పోస్టర్‌ను ఆవిష్కరించారు.

**కలెక్టర్ మాట్లాడుతూ...** సైబర్ నేరాలపై ప్రజలకు అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందన్నారు.

**ఎస్పీ డి.జానకి మాట్లాడుతూ...** ప్రస్తుతం సైబర్ నేరగాళ్లు వివిధ రకాల మోసాలకు పాల్పడుతున్నారని, అపరిచిత లింకులు, ఫోన్ కాల్స్, మెసేజ్‌లు, నకిలీ ప్రకటనల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. వినాయక చవితి సందర్భంగా భక్తులు పెద్ద సంఖ్యలో మండపాలను సందర్శిస్తారని, ఈ అవకాశాన్ని సైబర్ అవగాహనకు వినియోగించుకోవాలని, జిల్లాలోని ప్రతి గణేష్ మండపంలో ఈ పోస్టర్ ఏర్పాటు చేయాలని ఉత్సవ కమిటీలకు సూచించారు. సైబర్ మోసానికి గురైతే వెంటనే 1930 టోల్ ఫ్రీ నంబర్‌కు ఫిర్యాదు చేయాలని కోరారు.

అనంతరం కలెక్టర్ కార్యాలయ ప్రాంగణంలో కలెక్టర్, ఎస్పీ, అధికారులు మొక్కలు నాటారు. పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యతని, మొక్కలు నాటడమే కాక సంరక్షించడం కూడా ముఖ్యమని అన్నారు.

కార్యక్రమంలో అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్, డీఆర్వో ఏ. నిర్మల, కలెక్టరేట్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవం



**మల్దకల్, సెప్టెంబర్ 5 (జనంసాక్షి):** ప్రభుత్వ జూనియర్ కళాశాలలో శనివారం జాతీయ ఉపాధ్యాయ దినోత్సవం-డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ జయంతి సందర్భంగా ఘనంగా గురుపూజోత్సవ వేడుకలు ప్రిన్సిపల్ శ్రీలత రెడ్డి అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి ఏం.హృదయరాజు హాజరయ్యారు. విద్యార్థులు ముందుగా కళాశాలలో తామే జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారిగా, ప్రిన్సిపాల్ మరియు అధ్యాపకులుగా , అధ్యాపకేతర సిబ్బందిగా మారి స్వయం పరిపాలన దినోత్సవం జరుపుకుంటూ తరగతులు నిర్వహించడం జరిగింది.



**పెబ్బేరు, సెప్టెంబర్ 5 (జనంసాక్షి):** జాతీయ ఉపాధ్యాయ దినోత్సవ సందర్భంగా రాష్ట్రస్థాయి జిల్లాస్థాయి ఉత్తమ అవార్డులు రావడం పట్ల పెబ్బేరుకు ఘన కీర్తి లభించింది. ఉత్తమ ఉపాధ్యాయులుగా అవార్డులు అందుకున్న వారు దళిత వర్గానికి చెందిన వారు కావడం మరో విశేషం. పెబ్బేరు మున్సిపాలిటీ పరిధిలో ఉన్న పాఠశాలలకే ఈ అరుదైన గౌరవం ఉందా అక్కడ విశేషం. చదువు పట్ల ప్రేమ విద్యార్థులను తీర్చిదిద్దాలన్న వారి కృషి తగిన ఫలితం లభించిందని తోటి ఉపాధ్యాయులు ప్రశంసించారు. పెబ్బేరు చెంచువాడా పాఠశాలలో ప్రధానోపాధ్యాయులుగా పనిచేస్తున్న దాసరి చిన్న రాములు రాష్ట్రస్థాయి ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారాన్ని పొందారు.




**మహబూబ్‌నగర్, బ్యూరో సెప్టెంబర్ 05 (జనంసాక్షి):** మహబూబ్ నగరంలోని ప్రభుత్వ ఎన్టీఆర్ మహిళా డిగ్రీ కళాశాల (అటానమస్)లో ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అధ్యాపకులు, విద్యార్థినులు కలిసి భారతరత్న డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పిరారు. అనంతరం ప్రేరణాత్మక ప్రసంగాలతో వేడుకలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, విద్యార్థినులు పాల్గొన్నారు.



**నవాబ్‌పేట, సెప్టెంబర్ 5 (జనంసాక్షి):** మండల కేంద్రంలో గురుపూజోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణంలో భారత మాజీ రాష్ట్రపతి, డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతిని పురస్కరించుకుని ఉపాధ్యాయ దినోత్సవాన్ని శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు తమ ఉపాధ్యాయులపై ఉన్న ప్రేమానురాగాలను చాటుకుంటూ వేడుకల్లో ఉత్సాహంగా భాగస్వామ్యమయ్యారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ బృందం, సిబ్బంది మరియు విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఈ ఉపాధ్యాయ దినోత్సవ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.




**అల్లాదుర్గం, సెప్టెంబర్ 5 (జనంసాక్షి):** భారతరత్న మాజీ రాష్ట్రపతి సర్వేపల్లి రాధాకృష్ణ దేశానికి చేసిన సేవలు మరవలేనివని అల్లాదుర్గం ప్రభుత్వ జడ్పీ పి హెచ్ ఎస్ బాలుర పాఠశాల ప్రధానోపాధ్యాయులు పిచ్చయ్య అన్నారు. ఉపాధ్యాయ దినోత్సవం పురస్కరించుకొని శనివారం పాఠశాలలో వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు శ్రీనివాస రావు, కృష్ణ, వీరప్ప వేణుమాధవ్ రెడ్డి, పాండురంగం, రిటైర్డ్ ఉపాధ్యాయులు రాజేశ్వరరావు, మోతిలాల్, గోవింద లీల, సిబ్బంది ఏజాజుద్దీన్, సతీష్ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.




**చేర్యాల, సెప్టెంబర్ 05(జనంసాక్షి):** విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయుల పాత్ర కీలకమని సిద్దిపేట పోలీస్ కమిషనర్ రష్మి పెరుమాళ్ అన్నారు. శనివారం చేర్యాల పోలీస్ స్టేషన్ పరిధిలోని ముస్త్యాల తెలంగాణ మోడల్ స్కూల్‌లో నిర్వహించిన ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలకు సిద్దిపేట పోలీస్ కమిషనర్ రష్మి పెరుమాళ్, ఐపీఎస్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ప్రస్తుత డిజిటల్ యుగంలో సోషల్ మీడియా, ఇంటర్నెట్ వినియోగం పెరుగుతున్న దృష్ట్యా సైబర్ నేరగాళ్ల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అపరిచిత వ్యక్తులతో ఆన్‌లైన్‌లో పరిచయాలు పెంచుకోవద్దని, ఓటీపీలు, వ్యక్తిగత సమాచారాన్ని ఎవరికీ షేర్ చేయకూడదని సూచించారు. ఏవైనా సైబర్ మోసాలు జరిగితే వెంటనే 1930 టోల్ ఫ్రీ నంబర్‌కు ఫిర్యాదు చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో చేర్యాల సిఐ బానోతు రమేష్ నాయక్, ఎస్సై గూడ అపూర్వ రెడ్డి పాల్గొన్నారు.



**చేర్యాల, సెప్టెంబర్ 05(జనంసాక్షి):** చేర్యాలలోని సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ జూనియర్ కళాశాలలో మాజీ రాష్ట్రపతి డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతిని పురస్కరించుకొని ఉపాధ్యాయ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అధ్యాపకులకు విద్యార్థులు శాలువాలతో సత్కరించడం జరిగింది. కళాశాలలో విద్యార్థులకు స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.




**పాపన్నపేట,సెప్టెంబర్ 5 (జనంసాక్షి):** సమాజ నిర్మాణంలో విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయుల పాత్ర కీలకమని శ్రీ విద్యా పాఠశాల ప్రిన్సిపల్ రవీందర్ గుప్తా పేర్కొన్నారు. ఉపాధ్యాయులు రాధాకృష్ణ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. విలువలతో కూడిన విద్యను అందిస్తూ విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దడమే ఉపాధ్యాయుల ముఖ్య లక్ష్యమని అయన అన్నారు.




**చేర్యాల, సెప్టెంబర్ 05 (జనంసాక్షి):** విద్యార్థుల భవిష్యత్తులో తీర్చిదిద్దే మార్గ నిర్దేశకులు ఒక ఉపాధ్యాయులు మాత్రమేనని ఆకునూరు గ్రామ సర్పంచ్ కొమ్ము రవి అన్నారు. దేశ మాజీ రాష్ట్రపతి, గొప్ప విద్యావేత్త డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతిని పురస్కరించుకుని శనివారం మండలంలోని ఆకునూరు జెడ్పిహెచ్‌ఎస్, ఎంపీపీఎస్, యూపీఎస్ పాఠశాలలో పనిచేస్తున్న ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులను సర్పంచ్ సన్మానించారు. కార్యక్రమంలో ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, గ్రామపంచాయతీ పాలకవర్గం పాల్గొన్నారు.



**అమీన్పూర్ సెప్టెంబర్ 5 (జనంసాక్షి):** యువత విద్యార్థులు సమాజం పట్ల సామాజిక అవగాహన పెంపొందించుకోవాలని అమీన్పూర్ ఇన్స్పెక్టర్ ప్రవీణ్ రెడ్డి పేర్కొన్నారు. ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకుని సైబరాబాద్ పోలీస్ కమిషనర్ ఆదేశాల మేరకు అమీన్పూర్ పోలీసుల ఆధ్వర్యంలో బీరంగూడ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోనీ 907 విద్యార్థుల సమక్షంలో 33 ఉపాధ్యాయులకు విద్య రంగంలో వారు చేసిన సేవలను గుర్తిస్తూ ఘనంగా సన్మానించీ అభినందించారు.










